వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 03 డిసెంబర్ 2022

ఆరోగ్య ప్రగతిపై సమీక్షించిన కేంద్ర వైద్య బృందం

రాయచోటి.డిసెంబర్ 02 ప్రభాతవార్త

భారత ప్రభుత్వం వైద్య మంత్రిత్వ శాఖ డిల్లీ నుంచి పిఐపి బృందం డా.రమణ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా డిఎంహెచ్‌వో కార్యాలయాన్ని సందర్శించి జిల్లాలో అమలవుతున్న ఆరోగ్య పథకాల అమలు గురించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి, ప్రోగ్రాం అధికారులు మరియు కార్యకర్తల సిబ్బందితో పాటు సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో అమలవుతున్న ఆరోగ్య పథకాల ప్రగతి గురించితెలుసుకున్నారు. నాణ్యమైన సేవలు విస్తృతంగా అందించడానికి తగు సలహాలు సూచనలు ఇచ్చారు. వివిధ విభాగాలకు చెందిన రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కొండయ్య, అడిషనల్ డిఎంహెచ్‌వో డా.శైలజ, డిఐవో డా.ఉషశ్రీ, ప్రోగ్రాం అధికారులు డా.మదుసూధన్‌రెడ్డి, డా.రియాజ్‌బేగ్, డా.శేషగిరిబాబు, డా.విష్ణు, డా.ఓబుల్‌రెడ్డి, మునీశ్వర్, ప్రసాద్, ఆఫీస్ సూపరిడెంట్‌లు పుల్లమరాజు, మహబూబ్‌బాష, మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అన్నమయ్య జిల్లా పంచాయతీ కార్యదర్శిగా ధనలక్ష్మీ

రాయచోటి.డిసెంబర్ 02 ప్రభాతవార్త

నెల్లూరు జిల్లా పంచాయతీ అధికారి ధనలక్ష్మీ అన్నమయ్య జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ మేరకు పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. 2019 డిసెంబర్ 2వ తేదీన జిల్లా పంచాయతీ అధికారిగా ధనలక్ష్మీ భాధ్యతలు చేపట్టారు. అంతవరకు ఇన్‌చార్జీలతో నడుస్తున్న సాంప్రదాయానికి స్వస్తి పలుకుతూ రెగ్యులర్ డిపివో నియామకం జరిగింది. మూడు సంవత్సరాల కాలంలో గ్రామ పంచాయతీ ఎన్నికలను ఆమె ఎటువంటి వివాధాలు లేకుండా సమర్ధవంతంగా నిర్వహించారు. అదేవిధంగా ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన కరోనా సమయంలో హోం ఐసోలేషన్ అధికారిగా సమర్ధవంతంగా విధులు నిర్వహించి ప్రశంసలు పొందారు. అక్షర చైతన్యం, జిల్లాల పునర్విభజన సమయంలో విజయవంతంగా పనిచేశారు. పంచాయతీ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించి మంచి గుర్తింపును తెచ్చుకున్నారు. జిల్లాలో అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది సహాయసహకారాలతో విధులు నిర్వహించినట్లు వార్తకు తెలిపిన ధనలక్ష్మీ విధి నిర్వహణలో తనకు సహకరించిన అందరికి ధన్యవాదాలు తెలియజేశారు.

సీబీఆర్ వద్ద రూ.5.60 కోట్లతో అభివృద్ధి పనులు

- లాహిరి లాహిరి లాహిరిలో అంటూ.. బోటు షికారు చేసిన సీఎం

- పాలకొండలను తలపించేలా సీబీఆర్ అందాలు - భవిష్యత్తులో మరింత అభివృద్ధి

పులివెందుల, డిసెంబరు 2, ప్రభాతవార్త :

లింగాల మండలంలోని చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయరు (సీబీఆర్) వద్ద రూ.5.60కోట్ల పాడా నిధులతో నిర్మించిన పలు అభివృద్ధి పనులకు సంబంధించి శిలా ఫలకాలను రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. రెండు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం ఆయన సీబీఆర్ వద్దకు హెలికాప్టర్‌లో చేరుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, డిప్యూటి సీఎం అంజాద్‌బాషా, జిల్లా కలెక్టరు విజయ్‌రామరాజు, తదితరులు అక్కడి అభివృద్ధి పనుల గురించి సీఎంకు వివరించారు. పాలకొండలను తలపించేలా సీబీఆర్ అందాలను మరింత అభివృద్ధి చేస్తామని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. అనంతరం లాహిరి లాహిరి లాహిరిలో అంటూ ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, తదితరులతో కలిసి బోటుషికారు చేశారు. ముందుగా సీఎం జగన్‌కు తమ్ముడు ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి లైఫ్ జాకెట్‌ను తొడిగారు. రూ.4.10కోట్ల పాడా నిధులతో అధునాతనంగా సీబీఆర్‌ను ప్రముఖ పర్యాటక కేంద్రంగా దేశంలోనే ఉన్నత ప్రమాణాలతో వైఎస్ఆర్ లేక్ వ్యూ రెస్టారెంట్, పార్కుతో పాటు రూ.1.50కోట్ల పాడా నిధులతో నాలుగుసీట్ల స్పీడ్ బోటు, 18సీట్ల ఫ్లోటింగ్ జెట్టి పర్యాటక బోటింగ్ సిస్టమ్ అభివృద్ధి పనులకు సంబంధించి శిలాఫలకాలను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. అలాగే లేక్‌వ్యూ పార్కులో ఏర్పాటు చేసిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం వైఎస్ఆర్ లేక్‌వ్యూ రెస్టారెంట్‌లో పర్యాటకుల కోసం అధునాతనంగా నిర్మించిన అతిథి గృహాలను ప్రారంభించారు. అతిథి గృహాల నుండి లేక్‌వ్యూ పాయింట్ నుండి రిజర్వాయరులో ఉన్న జలకళను చుట్టూ ఉన్న ఆహ్లాదకరమైన పచ్చదనాన్ని తిలకించి కొద్దిసేపు ప్రకృతి అందాలను ఆస్వాదించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ పులివెందుల ప్రాంత ప్రజలకు మా కుటుంబం ఎంతో రుణపడి ఉందని, గత 40ఏళ్లుగా కష్టసుఖాల్లో మా వెంట ఉండి మేమున్నామని మమ్మల్ని ముందుకు నడిపించారని, ఈ ప్రాంత వాసులకు ఎంత చేసినా తక్కువేనన్నారు. పులివెందుల నియోజకవర్గ ప్రజలకు అతి దగ్గరలోనే అత్యంత ఆహ్లాదకరమైన వాతావరణం అందుబాటులోకి తెచ్చి వారు ఆనందంగా గడిపేందుకు చిత్రావతి రిజర్వాయరు వద్ద ఉన్నత ప్రమాణాలతో కూడిన పర్యాటక కేంద్రం అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. ప్రసిద్ధ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఈ ప్రాంతం ఎంతో అనువైనదని, ఇక్కడ అన్నిరకాల వనరులు సమృద్ధిగా ఉన్నాయని, జాతీయ స్థాయిలో పర్యాటకులను ఆకర్షించేలా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. వైఎస్ఆర్ లేక్‌వ్యూ రెస్టారెంట్‌లో జిల్లా నీటిపారుదల శాఖ వారు ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిలకించారు. ఈ ఫోటో సెషన్‌లో జిల్లాలోని మేజర్ రిజర్వాయర్లు, ప్రాజెక్టులు, వాటి సామర్థ్యంకు సంబంధించి పూర్తి వివరాలను ఆ శాఖ అధికారులు కూలంకుషంగా ముఖ్యమంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, జిల్లా కలెక్టరు విజయ్‌రామరాజు, ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, సీఎం ఓఎస్డీలు ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, జిల్లా ఎస్పీ అన్బురాజన్, జాయింట్ కలెక్టరు సాయికాంత్‌వర్మ, పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి, లింగాల ఎంపీపీ అమృత, మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న భూ హక్కు పత్రాలు పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాలి

-ఓటరు గుర్తింపు కార్డుకు ఆధార్ అనుసంధానం కార్యక్రమం వేగవంతం చేయాలి

-జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా

రాయచోటి.డిసెంబర్ 02 ప్రభాతవార్త

జగనన్న భూ హక్కు పత్రాలు పంపిణీ చేసేందుకు అన్ని చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆర్డివోలు, తహశీల్దార్‌లకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జగనన్న భూ హక్కు పత్రాలు పంపిణీ, ఓటరు జాబితాకు సంబందించిన పలు అంశాలపై ఆర్డివోలు, తహశీల్దార్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలోని రీ సర్వే పూర్తయిన 36 గ్రామాలకు సంబందించి భూ హక్కు పత్రాలు వచ్చాయని వీటిని పంపిణీ చేసేందుకు ఆర్డివో, తహశీల్దార్‌లు ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో సంప్రదించి త్వరితగతిన భూ హక్కు పత్రాలు పంపిణీ చేసేందుకు తగు చర్యలు చేపట్టాలన్నారు. నూతన ఓటరు జాబితా ప్రకారం ఓటరు కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఆధార్ అనుసంధానం చేయాల్సి ఉంటుందన్నారు. ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానం చేయుటకు ఎవరయితే ఓటరు కార్డు ఇస్తున్నారో వారి దగ్గర ప్రమాణీకరణకోసం 6-బి ఫాం పొంది జాగ్రత్తగా పరిశీలించి ఓటరు కార్డుకు ఆధార్ లింక్ చేయాలన్నారు. 18 సంవత్సరాలు పూర్తయిన వారందరికి ఓటు హక్కు కల్పించే విధంగా జిల్లాలోని అన్ని కళాశాలలో ప్రత్యేక క్యాంప్‌లు నిర్వహించాలన్నారు. మ్యుటేషన్ కోసం అందిన దరఖాస్తులపై విఆర్‌వోలు, తహశీల్దార్‌లు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి క్లియర్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగపు తహశీల్దార్ శ్రావణి, డిప్యూటి తహశీల్దార్ క్రాంతికుమార్, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో ఇంటింటా సంక్షేమ లబ్ధి : ఎమ్మెల్యే



రామాపురం.డిసెంబర్ 02 ప్రభాతవార్త

ఆదర్శంగా, పారదర్శకంగా సీఎం జగన్ పాలన సాగుతోందని వైఎస్సార్‌సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రామాపురం మండలం సుద్దమళ్ల గ్రామంలోని మంగళపల్లి, హరిజనవాడ, చింతలవాండ్లపల్లి, బయారెడ్డిగారిపల్లి తూపల్లి, ఎగువ హరిజనవాడ, దేవళంపల్లిలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ ప్రవేశబెట్టిన నవరత్న పథకాలతో సకల జనుల సంక్షేమం జరుగుతోందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆంధ్రప్రదేశ్ కేరాఫ్ అడ్రస్‌గా మారిందన్నారు. ఇతర రాష్ట్రాలు మన రాష్ట్రం వైపు చూస్తున్నాయన్నారు. స్వగ్రామమైన సుద్దమళ్లలో గడప గడపనా శ్రీకాంత్‌రెడ్డికి జన నీరాజనాలు పలికారు. బృహత్తర పథకాలను అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సిఎం జగనన్నకు నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిషలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి జేజేలు పలుకారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జనార్ధన్‌రెడ్డి, జెడ్‌పిటిసి మానసవెంకటరమణ, మార్కెట్ కమిటి చైర్మన్ విశ్వనాధరెడ్డి, సర్పంచ్‌లు సంఘ మండల అధ్యక్షుడు నాగభూషణ్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మీదేవి, వడ్డెర కార్పోరేషన్ డైరెక్టర్ ఆంజనేయులు, పలువురు వైఎస్సార్‌సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పలువురు ముఖ్యమంత్రికి ఘన స్వాగతం

కడప, డిసెంబరు 2, ప్రభాతవార్త :

జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం ఉదయం కడప విమానాశ్రయం చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధుల నుండి ఘన స్వాగతం లభించింది. ఈ నెల 2, 3 తేదీలలో లింగాల మండలం పార్నపల్లి గ్రామంలోని చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (సి.బి.ఆర్.) వద్ద పలు ప్రారంభోత్సవం కార్యక్రమాలకు, పులివెందులలో వివాహ కార్యక్రమంలో పాల్గొనే నిమిత్తం.. శుక్రవారం ఉదయం గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో బయలు దేరిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మధ్యాహ్నం కడప విమానాశ్రయం చేరుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డితో పాటు ఆయన సతీమణి వైఎస్ భారతి, వ్యక్తిగత సహాయకులు కృష్ణ మోహన రెడ్డి, ధనుంజయ రెడ్డిలు వచ్చారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా, జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు ఆదిమూలపు సురేష్, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు, డిఐజి యస్. సెంతిల్ కుమార్, నగరపాలక సంస్థ కార్పోరేషన్ కమీషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ లు ముఖ్యమంత్రికి.. పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం పలికారు. వీరితో పాటు ఎమ్మెల్సీలు డి సి గోవింద రెడ్డి, జెడ్పి చైర్మన్ అమర్నాథ్ రెడ్డి, కడప మేయర్ సురేష్ బాబు, రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే రఘురామి రెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి బద్వేలు ఎమ్మెల్యే దాసరి సుధ, రైల్వే కోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, శాసన మండలి ప్రభుత్వ విప్ వెన్నపూస గోపాల్ రెడ్డి, ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి, తదితరులు ముఖ్య మంత్రికి స్వాగతం పలికిన వారిలో వున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆప్యాయంగా అందరిని పేరుపేరున పలకరించారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో ధర్మచంద్రారెడ్డి,డిఎస్పీ వెంకట శివా రెడ్డి, ఎయిర్ పోర్ట్ అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నాన్న చనిపోయాక మీరందించిన సహకారం మరువలేనిది

- ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా

- పారదర్శకతతో పరిపాలనను అందిస్తున్నాం

- మండల నాయకులతో సీఎం జగన్

లింగాల మండల వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతున్న సీఎం వైఎస్ జగన్

పులివెందుల, డిసెంబరు 2, ప్రభాతవార్త :

నాన్న చనిపోయాక పులివెందుల నియోజకవర్గంలోని ప్రజలు ముఖ్యంగా లింగాల మండల ప్రజలు అందించిన సహకారం మరువలేనిదని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రెండురోజుల జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం లింగాల మండలంలోని చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయరు వద్ద పర్యటించిన అనంతరం ఆయన లింగాల మండల వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ సొంత నియోజకవర్గ ప్రజలను కలవడం ఎన్నటికీ ఆనందాన్ని ఇస్తుందన్నారు. మీరిచ్చిన సహకారంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రిగా మనోధైర్యంతో ఈ రోజు నిలిచి ఉన్నానని తెలిపారు. పులివెందుల ప్రాంత అభివృద్ధికి ఎప్పటికీ వెనకాడనని అన్నారు. పాడా అభివృద్ధి పనుల పురోగతి గురించి జిల్లా కలెక్టరు, ముఖ్యమంత్రికి వివరించారు. లింగాల మండలంలో జరుగుతున్న మొత్తం అభివృద్ధి పనుల పురోగతి గురించి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి వివరించారు. అనంతరం పలు అభివృద్ధి అంశాలపై పలువురు నాయకులు సలహాలు, సూచనలు అందించారు. అలాగే పలు అభివృద్ధి పనులపై వినతిపత్రాలను కూడా సీఎంకు అందజేశారు. అనంతరం వారిని ఉద్దేశించి సీఎం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఒక పాలసీ, ప్రణాళిక ప్రకారం అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, అన్ని వర్గాల ప్రజలు సమ్మతి, సహకారం అవసరం అన్నారు. గ్రామ సచివాలయాల ద్వారా ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలను ప్రజలకు సంతృప్తి కరంగా అందించడం జరుగుతోందన్నారు. వ్యవస్థ సక్రమంగా జరగాలంటే వివక్షతకు తావివ్వకూడదన్నారు. పరిపాలనను పారదర్శకంగా సాగినప్పుడే ప్రజా వ్యవస్థ పటిష్టంగా సాగుతుందన్నారు. అవినీతికి, పక్షపాతానికి తావు లేకుండా కుల, మత, వర్గ ప్రాంతాలకు అతీతంగా అలుపెరగకుండా అత్యంత పారదర్శకతతో పార్టీ అభివృద్ధికి శ్రమిస్తున్న నాయకులకు, అధికారులకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అమృత, బాబురెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్ని రాజకీయపక్షాలు పోలింగ్ ఏజెంట్లను ఏర్పాటు చేసుకోవాలి

అభ్యంతరాలు పరిష్కారం కావాలంటే ఏజెంట్‌లు తప్పనిసరి

కొత్త ఓటర్లు జనవరి 1 లోపు 18 ఏళ్లు నిండితే ఓటు నమోదు చేసుకోవాలి

కళాశాలలకే ఓటు దరఖాస్తులు - ఆర్‌డిఒ కోదండరామిరెడ్డి

రాజంపేట అర్బన్, డిసెంబరు 2 ప్రభాతవార్త

అన్ని రాజకీయ పక్షాలు పోలింగ్ కేంద్రాల వారిగా ఎన్నికల ఏజెంట్లను ఏర్పాటు చేసుకోవాలని ఆర్‌డిఒ కోదండరామిరెడ్డి కోరారు. శుక్రవారం సబ్‌కలెక్టర్ కార్యాలయ సభాభవనంలో రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాల తహశిల్దారులు, ఆర్ఐలు, వివిధ స్థాయిల పోలింగ్ కేంద్రాల సిబ్బందితో ఆర్‌డిఒ సమావేశం నిర్వహించారు. అలాగే ఈ సమావేశంలో రెండు నియోజకవర్గాల పరిధిలోని జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల స్థాయిలో పక్కా ఓటర్ల జాబితా సిద్ధం కావాలంటే ప్రజాప్రతినిధులు రెవెన్యూ అధికారులకు సహకరించాలన్నారు. ఓటరు జాబితా నుంచి తొలగించినా, తొలగించకపోయినా సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని గుర్తు చేశారు. ఓటరు జాబితా ముసాయిదా సిద్ధమైన తర్వాత ఈ సమస్య ఎదురవుతుందన్నారు. పలుమార్లు రాజకీయ పక్షాలకు సమావేశాలు ఏర్పాటు చేసి పోలింగ్ ఏజెంట్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించినా పట్టించుకోవడం లేదన్నారు. పోలింగ్ ఏజంట్లను ఏర్పాటు చేసుకొన్నట్లయితే బూత్‌లెవల్‌లో కొత్తఓటర్ల చేరిక తొలగింపుపై ఎప్పటికప్పుడు బిఎల్ఒలు వారి దృష్టికి తీసుకుపోయి నిర్ణయం తీసుకొనేందుకు వీలుంటుందన్నారు. ఇకనైనా ఈ సమస్య మరోసారి పునరావృతం కాకుండా చూడాలని కోరారు. అలాగే వచ్చే యేడాది జనవరి 1 లోపు 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాలని కోరారు. అన్ని విద్యా సంస్థలకు దరఖాస్తులు పంపుతామన్నారు. ఓటరు జాబితాలో చేరిక కోసం పుట్టిన తేది, విద్యాఅర్హత, నివాస ద్రవీకరణ పత్రం, ఆధార్‌కార్డు పత్రాలు జత చేసి ఇవ్వాలని విద్యా సంస్థల ప్రతినిధులను కోరారు. దీనివల్ల అర్హులైన కొత్త ఓటర్లు జాబితాలో చేరుతారన్నారు. అందుకే ఈ దఫా విద్యా సంస్థలకే నేరుగా దరఖాస్తులు పంపుతామని పేర్కొన్నారు. సమావేశంలో రాజంపేట తహశిల్దారు ఎంవి సుబ్రమణ్యంరెడ్డి, రైల్వేకోడూరు తహశిల్దారు రామ్మోహన్, ఆర్‌డిఒ కార్యాలయ పరిపాలన అధికారి జె.శిరీషా, తహశిల్దారులు, డిటిలు, ఆర్ఐలు పాల్గొన్నారు.

మైనార్టీలకు ప్రభుత్వం పెద్దపీట : ఎమ్మెల్యే

రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 2 ప్రభాతవార్త

రాష్ట్రంలోని మైనార్టీలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని కొత్తకోడూరు వద్ద మసీదు నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి మైనార్టీలకు చక్కటి పథకాలను, వారి అవసరాలను దృష్టిలో ఉంచుకొని మరెన్నో సంఘ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని అన్నారు. అదేవిధంగా అన్ని ప్రభుత్వాల కంటే వైసిపి ప్రభుత్వంలో మైనార్టీలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని అన్నారు. రైల్వేకోడూరు పట్టణంలో మైనార్టీలు చక్కటి అవగాహన కలిగి ముఖ్యమంత్రిపై ఎనలేని అభిమానం ఉన్నదని అన్నారు. మైనార్టీలకు ఎప్పుడు ప్రాధాన్యత ఈ ప్రభుత్వం కల్పిస్తున్నదని ఆయన అన్నారు. అన్నమయ్య జిల్లా రైతు సలహామండలి చైర్మన్ పంజం సుకుమారెడ్డి మాట్లాడుతూ మైనార్టీలకు వైసిపి ప్రభుత్వం ఎనలేని అద్భుత పథకాలను అందిస్తున్నదని, మైనార్టీలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఎనలేని అభిమానం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శివయ్య, జిల్లా కోఆప్షన్‌మెంబరు అన్వర్‌బాషా, కోడూరు మస్తాన్, అనంతరాజుపేట సలాం, ఎస్.మస్తాన్, కరిముల్లా, రవూఫ్, ఇర్ఫాన్, ముజీబ్‌తో పాటు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఒకే వేదికపై నల్లారి సోదరులు

పీలేరు, డిసెంబర్ 2 ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి చివరి ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఆయన సోదరుడు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిల మధ్య గత మూడు సంవత్సరాలుగా ఎడమొకం..పెడమొకంగా ఉన్న సంగతి అందరికి తెలిసిందే అయితే శుక్రవారం సాయంత్రం పీలేరు నియోజకవర్గం కె.వి.పల్లె మండలం మారెళ్ళ మాజీ సర్పంచ్ సమీప బంధువు మాజీ సర్పంచ్ గీతమ్మ కుమార్తె వివాహంలో నల్లారి సోదరులు ఒకే వేదికపై దర్శనమివ్వడంతో పలు ఆసక్తికర చర్చలు పీలేరు నియోజకవర్గ ప్రజల మధ్య జరుగుతుండడం విశేషం. ఏదిఏమైనప్పటికి నల్లారి సోదరులు మళ్ళి ఒకే తాటిపైకి రావాలని పలువురు కోరుకుంటున్నారు.

పాఠశాల స్థలం కబ్జాకు గురవుతున్నా పట్టించుకోని రెవెన్యూశాఖ

చిట్వేలి, డిసెంబరు 2 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాల స్థలం కొందరు వ్యక్తుల చేతుల్లో దర్జాగా కబ్జాకు గురవుతున్నా మండల రెవెన్యూశాఖ తెలియనట్లు వ్యవహరిస్తోంది. వివరాల్లోకి వెళితే చిట్వేలి మండల కేంద్రంలోని రాజుకుంట పంచాయతి అనుంపల్లె గ్రామం రంగసముద్రం మజరా నందు ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో ఉత్తరం వైపున 10 సెంట్లు, తూర్పు వైపున 20 సెంట్లు పాఠశాలకు సంబంధించి ప్రభుత్వ భూమి ఎప్పటినుంచో ఖాళీగా ఉంది. కాగా ఖాళీగా ఉన్న భూమిని కొందరు ఆక్రమించి చుట్టూ కంచె ఏర్పాటు చేసుకొన్నారు. ఈ విషయంపై గ్రామస్థులు పలుసార్లు రెవెన్యూ అధికారులను కలిసి పాఠశాలకు ఇరువైపులా ఉన్న స్థలాన్ని పాఠశాల వసరాల కోసం ఉపయోగించాలని, గ్రామానికి అంతటికి చెందిన సమస్య అని తెలియజేశారు. అయితే ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకుండడంపై పలు విమర్శలు గుప్పుమంటున్నాయి. ప్రస్తుతం నాడు నేడు నిధుల ద్వారా పాఠశాల అభివృద్ధికి సంబంధించి కొంత నగదు మంజూరు కావడంతో పాఠశాల పక్కన నిర్మించాల్సిన వంటగది, మూత్రశాలను పాఠశాలకు దూరంగా ఉన్న జగనన్న కాలనీలో నిర్మించడంపై గ్రామస్థులు విమర్శిస్తున్నారు. అయితే పాఠశాల స్థల ఆక్రమణదారులు, విద్యాకమిటి అధ్యక్షులు ఒకే కుటుంబానికి చెందినవారు కావడంతో వారికి అనుకూలంగా పనులు చేపడుతున్నట్లు, దీన్ని నివారించాల్సిన రెవెన్యూ అధికారి, విద్యాశాఖ అధికారి స్థానిక ప్రతినిధుల రాజకీయ ఒత్తిళ్లకు వత్తాసు పలుకుతున్నారంటూ గ్రామస్థులు పేర్కొంటున్నారు. బావితరాలకు ఉపయోగపడే ఆ స్థలంపై ఉన్నతాధికారులు వాస్తవాలను పరిశీలించి ఆ స్థలాన్ని కబ్జాదారుల నుండి కాపాడాలని గ్రామస్థులు కోరుతున్నారు.

తెదేపా కార్యకర్తలకు అండగా ఉంటాం

తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి

కేవి.పల్లె, డిసెంబరు 2 ప్రభాతవార్తః

అక్రమ కేసులకు భయపడవద్దని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గర్నిమిట్టలో ఇదేం ఖర్మ కార్యక్రమం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభు త్వం వైఫల్యాలు, దౌర్జన్యాలను ప్రజల వద్దకు తీసుకుపోవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా ఘన విజయం సాధిస్తుందన్నారు. ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని గ్రామస్థాయి నాయకులు ఆయా గ్రామాలలో తప్పనిసరిగా నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు మల్లారపు రవిప్రకాష్ తెదేపా నాయకులు వెంకటరమణనాయుడు, గాలి సుధాకర్‌నాయుడు, రాజశేఖర్ నాయుడు, సురేష్‌రెడ్డి, రెడ్డెప్పరెడ్డి, రవిచం ద్రారెడ్డి, గాంధీరెడ్డి తెలిపారు.

దళితుల సమస్యలు పరిష్కరించాలి

కేవి.పల్లె, డిసెంబరు 2ప్రభాతవార్తః

దళితుల సమస్యలు పరిష్కరించాలని పలువురు దళిత సంఘాల నాయ కులు కోరారు. స్థానిక తహశీల్దారు కార్యాలయంలో శుక్రవారం ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సమావేశం జరిగింది ఈసందర్భంగా ఎంపీడీఓ మాట్లడుతూ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఈసందర్భంగా ముల్లంగి చంద్రయ్య మాట్లాడుతూ వెలుగులో అవినీతి జరుగుతున్నా, నిధులు దుర్వినియోగం జరుగుతున్నా అధికారులు స్పందించడం లేదన్నారు. టీఎల్ వెంకటేష్ మాట్లాడుతూ అధికారులు దళితుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా రని, ఉపాధి హామీ పథకింలో పనులు కల్పించడం లేదన్నారు. ఈకార్యక్రమంలో తహశీల్దారు మహమ్మద్ అజారుద్దీన్ వెలుగు ఏపీఎం మంజుల, దళిత సంఘ నాయకులు సురేష్, పురుషోత్తం, మల్లికార్జున, శ్రీనివాసులు, శ్రీరాములు పాల్గొన్నారు.

ఆడపిల్ల పెళ్లికి రూ.లక్ష ఆర్థిక సాయం : ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు డిసెంబర్ 2, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పట్టణంలో గత 8 ఏళ్ల క్రితం బంగారు షాపులో పనిచేస్తూ విష వాయువు వల్ల చనిపోయిన సింగినాదం సుబ్బరాయుడు కుమార్తె పెళ్లికి శుక్రవారం లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఇచ్చిన మాట నిలుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎనిమిదేళ్ల క్రితం బంగారు షాపులో పనిచేస్తూ మరణించిన సుబ్బరాయుడుకు భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారన్నారు. కుటుంబాన్ని పోషించే ఇంట పెద్దదిక్కు ఆకస్మిక మరణంతో అనాధలైన కుటుంబానికి అప్పట్లో పది లక్షల రూపాయల సహాయాన్ని ఏర్పాటు చేసి అండగా నిలిచామన్నారు. నాడు ఆడబిడ్డ పెళ్ళికి ఆర్థిక సహాయం చేస్తానని మాట ఇచ్చానన్నారు ఆ మాట మేరకు సుబ్బరాయుడు సతీమణి సిగినాదం చౌడమ్మకు నగదును అందజేశారు. కార్యక్రమంలో సోములవారిపల్లె మాజీ సర్పంచ్ రమణయ్య , రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రను జయప్రదం చేయండి : సిపిఐ

ప్రొద్దుటూరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త

జిల్లాలోని జమ్మలమడుగు నియోజకవర్గంలో తక్షణమే ఉక్కు ఫ్యాక్టరీ పనులు చేపట్టాలని సిపిఐ ఆధ్వర్యంలో డిసెంబర్ 9 నుంచి 13 వరకు కనుతీర్థం నుండి కడప కలెక్టరేట్ వరకు పాదయాత్ర లను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బి రామయ్య, ప్రముఖ న్యాయవాది కథా రచయిత దాదా హయత్ పిలుపునిచ్చారు శుక్రవారం స్థానిక గాంధీ రోడ్‌లోని గాంధీ విగ్రహం ఎదుట పాదయాత్ర ప్రచార గోడపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాదయాత్రకు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా, కేరళ సిపిఐ ఎంపీ బినయ్ విశ్వం, రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ, సిపిఐ జాతీయ నాయకులు డాక్టర్ కే నారాయణ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి ఓబులేసు, జి ఈశ్వరయ్యలు హాజరవుతారు అన్నారు. ఈనెల 10న పాదయాత్ర ప్రొద్దుటూరుకు చేరుకుంటుందని, అక్కడ జరిగే బహిరంగ సభలో అన్ని వర్గాల ప్రజానీకం, విద్యార్థులు, యువకులు, నిరుద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు వై హరి, శివారెడ్డి, పట్టణ సహాయ కార్యదర్శి షరీఫ్, సమితి సభ్యులు రామకృష్ణ, మచ్చా శీను, ప్రతాప్, శ్రీనివాసులు మద్దిలేటి పాల్గొన్నారు.

వైసిపి పాలనకు రోజులు దగ్గర పడ్డాయి

మదనపల్లె, డిసెంబర్ 2 ప్రభాతవార్త :

అరాచక వైసిపి పాలనకు రోజులు దగ్గర పడ్డాయని మాజీ ఎమ్మెల్యే దొమ్మల పాటి రమేష్ తెలిపారు. శుక్రవారం స్తానిక గాంధీపురంలో ఇదేమి ఖర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పాలన లో ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలపై కరప్రతాలను పంచిపెట్టారు. గత మూడు న్నరేళ్ళగా ప్రజలకు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వచ్చే 2024 ఎన్నకల్లో వైసిపికి బుద్ధి చెప్పి తెలుగుదేశం పార్టీని ఆదరించి సిఎంగా చంద్రబాబు నాయుడును గెలిపించాలని కోరారు. కార్యక్రమం లో రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు, మైనార్టీ నాయకులు ఎస్ఎ.మస్తాన్, భవానిప్రసాద్, రాటకొండ మధుబాబు, వెంకటరమణారెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎయిడ్స్ బాధితులకు మెరుగైన సేవలు అందించండి

మదనపల్లెక్రైం, డిసెంబర్ 2 ప్రభాతవార్త :

ఎయిడ్స్ బాధితులకు మెరుగైన సేవలు అందిస్తూ వ్యాధి వ్యాప్తికి అడ్డుకట్ట వేయాలంటూ జిల్లా ప్రభుత్వాసుపత్రి మెడికల్ సూపరిండెంటెంట్ ఆంజినేయులు పేర్కొన్నారు. ఆసుపత్రిలోని ఐసిటిసి కేంద్రంలో కౌన్సిలర్లుగా పనిచేస్తున్న జయకుమార్, పుల్లయ్యనాయుడులు ఏయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలకు గుర్తింపుగా ఏపిశ్యార్స్ నుంచి బెస్ట్ పర్సామెన్స్ అవార్డు అందుకొన్న విషయం విధితమే. ఈ నేపథ్యంలో శుక్రవారం ఆసుపత్రిలో అవార్డు గ్రహీతకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆంజనేయులు మాట్లాడుతూ ఆసుపత్రిలోని ఐసీటిసి, ఏఆర్టీ కేంద్రాల్లో సుఖవ్యాధులపై అవగాహన కల్పిస్తూ బాధితులకు మెరుగైన సేవలు అందిస్తున్నారన్నారు. సిబ్బంది సేవలకు గుర్తింపుగా బెస్ట్ పర్మామెన్స అవార్డులు రావడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఆర్ఎంఓ దివాకర్, డాక్టర్ రామ్మూర్తి నాయక్, సిబ్బంది పురుషోత్తం, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

రామసముద్రంలో ఇదేమి ఖర్మ కార్యక్రమం

రామసముద్రం, డిసెంబర్ 2 ప్రభాతవార్త :

రామసముద్రం మండలం నారిగానిపల్లె పంచాయితీ అల్చిపల్లె ఎగువ దిగువ లంబవారిపల్లె పులగుండ్లపల్లె గ్రామాలలో, మండల టిడిపి నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ పర్యటించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌జెవెంకటేస్ మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో అమలలో ఉన్న ఎస్సి, ఎస్టి, బిసి మైనార్టీ కార్పోరేషన్‌లను ద్దు చేసి బడుగు, బలహీన వర్గాల ఆర్థిక మూలాలుపై వేటు వేసిన ఘనత సిఎం జగన్‌మోహన్‌రెడ్డిదే అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు విజయగౌడు, చిన్నుస్వామి, మాజీ మండల అధ్యక్షులు కొండూరు నారాయణరెడ్డి, మాజీ జడ్పిటిసి శివశంకర్, రాజేష్, పూల గుండ్లపల్లె శీనప్ప, రంగప్ప, శివ, సలీం, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మండల అభివృద్ధిలో అధికారుల పాత్ర కీలకం

సమావేశానికి డుమ్మాకొట్టిన అధికారులపై ఎంపిపి ఆగ్రహం

కలికిరి, డిసెంబర్ 2 ప్రభాతవార్త :

మండల అభివృద్ధిలో మండలస్థాయి అధికారుల పాత్ర కీలకమని మండల ఎంపిపి వేంపల్లి నూర్‌జహాన్ అన్నారు. శుక్రవారం కలికిరి మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం ఎంపిపి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఎంపిపి మాట్లాడుతూ ప్రతి మూడునెలలకు ఒక్కసారి జరిగే సమావేశాలకు కూడా ఎక్సైజ్ అధికారులు, ఆర్టీసి అధికారులు,మండలస్థాయి అధికారులు గైర్హాజరు కావడం పద్ధతి కాదని, జరగబోయే సమావేశాలకు ఇలాగే గైర్హాజరు అయితే వారిపై చర్యలు తప్పవని ఎంపిపి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపిడిఓ గంగయ్య మాట్లాడుతూ మండల అభివృద్ధికి, అధికారులకు పంచాయితీల్లోని ప్రజాప్రతి నిధులు సహకరించాలని ఎంపిడిఓ కోరారు. ట్రాన్స్‌కో ఏఈ ముజిబర్ రెహమాన్ మాట్లాడుతూ మండలంలోని గుట్టపాళ్యం పంచాయితీలో లోఓల్టేజి సమస్య పరిష్కారానికి బర్నేపల్లి గ్రామంలో సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతి పాదనలు పంపడం జరిగిందన్నారు. వ్యవసాయ అధికారిణి మమతారెడ్డి మాట్లా డుతూ మండలంలోని 5353మంది రైతులకు రూ.1.90,25లక్షలు రైతు బరోసా కింద ఆర్థికసాయం అందిందన్నారు.కార్యక్రమంలో సహకార బ్యాంకు ఛైర్మెన్ నల్లారి శ్రీకర్‌రెడ్డి, పంచాయితీ ఈఓ ఉదయ్‌కుమార్, మండల జడ్పిటిసి పద్మజ లోక వర్ధన్, ఇరిగేషన్ ఏఈ డమరకం, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ చక్రవర్తి, ఫారెస్టు అధికారి గిరి, ఏపిఓ సుజాత, మేడికుర్తి వైద్యాధికారి చిన్నరెడ్డెప్ప, ఏసిడిపిఓ క్రిష్ణమంజిరి, సర ్పంచ్‌లు, కార్యదర్శులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

కలికిరిలో మాజీ సిఎం కిరణ్

కలికిరి, డిసెంబర్ 2 ప్రభాతవార్త :

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి శుక్రవారం మండలంలో పర్యటించారు. బెంగుళూరు నుంచి బయలుదేరి ఆర్‌అండ్‌బి అతిథిగృహానికి చేరు కొన్నారు. తమ నాయకులు కలికిరి విచ్చేస్తున్నారని తెలుసుకొన్న పార్టీ నాయకులు జిల్లా నుంచి అధికసంఖ్యలో చేరుకొని మాజీ ముఖ్యంత్రిని కలిశారు. ఈ సందర్భంగా కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రతి ఒక్కరిని పేరుపేరున పలకరించి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకొన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువలి రెడ్డప్పరెడ్డి, శ్రీనివాస కళాశాలల ఛైర్మెన్ వెంకటరెడ్డి, గుర్రంకొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లుట్ల మూర్తిస్వామి, మాజీ ముఖ్యమంత్రి పిఏ క్రిష్ణప్ప, రెడ్డి సుబ్బరాయుడు, మురళి, సుధాకర్, రెడ్డిశేఖర్, శ్రీనివాసులు, కిరణ్,రమణ పాల్గొన్నారు.

విద్యార్థులు వ్యక్తిత్వ వికాసం పెంచుకోవాలి

మదనపల్లెక్రైం, డిసెంబర్ 2 ప్రభాతవార్త :

విద్యార్తి దశలోనే డిగ్రీ విద్యార్థులు వ్యక్తిత్వం వికాసం పెంచుకోవాలని ఎస్‌వి యూనివర్శిటి సైకాలజీ ప్రొపెసర్ శ్యామోహన్ దేవిడ్‌రాజు పేర్కొన్నారు. శుక్రవారం స్తానిక జా ్ఞనాంభిక డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు వ్యక్తిత్వం వికాసంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవిడ్ మాట్లాడుతూ విద్యార్థులు విజ్ఞానంతో పాటు నైపుణ్యం పెంచుకోవాలన్నారు. వైఖరి నడవడిక, భావవ్యక్తికరణలో సక్రమైన విధానాన్ని అలవరచుకోవాలన్నారు. వేగంగా మారుతున్న సమాజంలో సాంకేతికను అంది పుచ్చుకుని ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కర స్పాండెంట్ ఆర్.గురుప్రసాద్, వైస్‌ప్రిన్సిపాల్ రాఘవేంద్ర, సంపత్, హెడ్ కానిస్టేబుల్, రామ్మూర్తి పాల్గొన్నారు.

ఆర్టీసిలో అప్రింటేష్‌కు దరఖాస్తు చేసుకోవాలి

మదనపల్లె, డిసెంబర్ 2 ప్రభాతవార్త :

ఆర్టీసిలో అప్రెంటీష్ కోసం ఐటిఐ అభ్యర్థులు ధరఖాస్తులు చేసుకోవాలని ఆర్టీసి-1 డిపో మేనేజర్ మూరే వెంకటరమణారెడ్డి తెలిపారు. ఈనెల 7నుంచి 21లోపు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు పంపాలన్నారు. సర్టిఫికెట్లు వెరిఫికేషన్ ఆర్టీసి జోనల్ శిక్షణా కేంద్రం, కర్నూల్‌లో జరుగుతుందన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకునేవారు ఆన్నమయ్యజిల్లా ఐటిఐఅభ్యర్తులు మాత్రమే అర్హులన్నారు.

శిక్షణా తరగతుల్లో బిసి సెల్ అధ్యక్షులు

కురబలకోట, డిసెంబర్ 2 ప్రభాతవార్త :

అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరులో శుక్రవారం జరిగిన టిడిపి శిక్షణా తరగతులకు రాజంపేట పార్లమెంటరీ బిసి సెల్ అధ్యక్షులు సురేంద్రయాదవ్ పాల్గొన్నారు. ఈ శిక్షణా తరగతుల్లో రైల్వేకోడూరు నియోజకవర్గానికి చెందిన నాయకులు, మండల నాయకులు, కన్వీనర్లు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, ఏజెంట్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సురేంద్రయాదవ్ వారికి ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అన్న కార్యక్రమంపై శిక్షణ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన పలువురు టిడిపి బిసి నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తూ జగన్ ప్రజావ్యతిరేక విధానాలు వివరించారు.

నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలి

కురబలకోట, డిసెంబర్ 2 ప్రభాతవార్త :

నూతన ఆవిష్కరణలపై ఇంజనీరింగ్ విద్యార్థులు దృష్టి సారించాలని మిట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కమాల్‌బాషా కోరారు. శుక్రవారం మిట్స్‌లో ఇంటర్నల్ ప్యాకిటల్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక వ్యాపార రంగంలో మన జీవితాలను మార్చే వినూతన ఆలోచనలను అభివృద్ధి చేయాలని విద్యార్థులను, అధ్యాపకులను తెలిపారు. తమ ఆలోచన మార్గదర్శకాలను నిజమైన ఆవష్కరణలను సాధించడం మరింత కష్టతరం చేస్తుందన్నారు. ఈ దశగా ప్రతి ఒక్కరూ నూతన ఆలోచనలపై కృషి చేయాలన్నారు. ఇన్నోవేషన్ వారు ఇంట్రా ఇన్‌ఇన్‌స్యూట్ ఐడియాప పోటీలను విద్యార్థులకు ఈ సందర్భంగా నిర్వహించారు. ప్రతిభ కనపరచిన విద్యార్థులకు నగదు బహుమతులను, ప్రశంశాపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ జగదీషన్, రంజితాక్రిష్ణ, ప్రకాష్, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

డిప్యుటేషన్‌పై ఎర్రబల్లె కార్యదర్శి బదిలీ

దువ్వూరు, డిసెంబరు 2, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఎర్రబల్లె గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేంద్రప్రసాద్ రెడ్డిని డిప్యూటేషన్‌పై ఎర్రగుంట్ల మండలం హనుమనగుత్తికి బదిలీ చేశారు. ఇటీవల ఎర్రబల్లె గ్రామంలో ఉపాధి హామీ పీడీ యధుభూషణ్‌రెడ్డి పర్యటనలో గ్రామ పంచాయతీ కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం పంచాయతీ కార్యదర్శిపై పలువురు వాలంటీర్లు, సర్పంచులు, ప్రజలు దువ్వూరు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తన విధులకు ఆటంకం కలిగిస్తున్నారని పంచాయతీ కార్యదర్శి కూడా ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. నివేదిక అందిన తరువాత ఎర్రబల్లె గ్రామ కార్యదర్శి ని హనుమనగుత్తికి డిప్యుటేషన్‌పై బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న వెంకట కృష్ణారెడ్డిని ఎర్రబల్లె కార్యదర్శిగా నియమించడంతో శుక్రవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు.

విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు మృతి

చిట్వేలి, డిసెంబరు 2 ప్రభాతవార్త

చిట్వేలి మండల పరిధిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుధీర్ఘకాలం పాటు వ్యాయామ, ఆంగ్ల ఉపాధ్యాయునిగా తమ సేవలందించిన ఆవుల గోవిందయ్య(92) శుక్రవారం ఉదయం అనారోగ్యంతో మరణించారు. తన విద్యాబోధనతో అనేకమందిని ఉత్తమ ఉపాధ్యాయులుగాను, అత్యుత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన విద్యా తపస్వి గోవిందయ్య అని పలువురు అన్నారు. శనివారం ఉదయం 10 గంటలకు అంతిమయాత్ర ఉంటుందని కుటుంబ సభ్యులు ప్రసాద్, మూర్తిలు పేర్కొన్నారు.

మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని సత్కరించిన రెడ్డి సంఘం

రాయచోటి.డిసెంబర్ 02 ప్రభాతవార్త

రాయచోటి పట్టణం ఎస్ఎన్‌కాలనీలోని మండిపల్లి భవన్‌లో శుక్రవారం రెడ్డికమ్యునిటి సంఘం సభ్యులు రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువనాయకుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని దుశ్శాలవలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కమ్యునిటీ సంఘం సభ్యులు పాల్గొన్నారు. రాయచోటి మండలం వరిగ పంచాయతీ దళితవాడలో రామాలయం నిర్మాణానికి శుక్రవారం మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఆ గ్రామ ప్రజలకు విరాళం అందజేశారు. గుడి నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని తమ వంతు సహకారం ఎప్పుడు ఉంటుందని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటి సభ్యులు పాల్గొన్నారు.

ఓటు వజ్రాయుదం లాంటిది

రాయచోటి.డిసెంబర్ 02

ప్రభాతవార్త

ప్రస్తుతం సమాజంలో ప్రజలకు ఉన్న ఓటు హక్కు వజ్రాయుధంలాంటిదని శ్రీసాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డా.యం.సుధాకర్‌రెడ్డి అన్నారు. రాయచోటి పట్టణం మాసాపేటలోని శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఓటు హక్కు నమోదు ప్రక్రియపై అవగాహన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని దాని ప్రాముఖ్యతను మరియు ఆవశ్యకతను విద్యార్థిని విద్యార్థులకు వివరిస్తూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకుని విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. తమ పరిధిలోని ప్రజలందరికి ఓటు ఆవశ్యకతను వివరించాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యదేశంలో సామాన్యుడు గళం సమాజానికి బలమని అవినీతి రహిత ప్రభుత్వాన్ని, పేద మధ్యతరగతి ప్రజల సంక్షేమానికి పాటుబడే ప్రభుత్వాన్ని ఎన్నుకోవడాన్ని యువత ఓటు హక్కును వినియోగించుకోవాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.వి.బాలాజి, ఎన్ఎస్ఎస్ అధికారులు కరుణాకర్, విఆర్‌వోలు నవీన్,తులసీరెడ్డి, వివిధ విభాగాధిపతులు, అధ్యాకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి : టిటిడి

బ్రహ్మంగారి మఠం, డిసెంబరు 02

ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మైదుకూరు ఇన్‌ఛార్జ్, మాజీ టీటీడి ఛైర్మెన్ పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి మరియు ఎంబిపి సాధికార సమితి స్టేట్ మెంబర్ సారే రామనాయుడుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముడమాల గ్రామంలో వెలసి వున్న సిద్ధయ్య స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి, ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని ముడమాల పంచాయతీలోని ప్రతి ఇంటింటికీ కరపత్రాలు పంచుతూ రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం అవినీతి, నిరంకుశ పాలన, దౌర్జన్యంపై ప్రజలకు వివరిస్తూ, అలాగే నిరుద్యోగ సమస్య, అడ్డగోలుగా నిత్యావసర సరుకుల ధరలు, మద్యపానం, ఇసుక మాఫియా, త్రాగునీటి సమస్య, కరెంట్ ఛార్జీల పెరుగుదల, దుర్భరమైన రోడ్లు, నిధుల దుర్వినియోగం, నిలకడ లేని పరిపాలన వంటి 14 అంశాలతో ప్రతి ఇంటికి తిరిగి ప్రజలకు వివరిస్తున్నామని, రాష్ట్రం అభివృద్ధికి నోచుకోకుండా వెనుకబడిపోయిందని, కావున రాబోయే 2024 ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని, రాష్ట్రానికి చంద్రబాబు వస్తే గానీ మంచి రోజులు రావని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సభ్యులు, మాజీ ఎంపీటీసి రమే ష్, ఆదిబోయిన రమణయ్య, చిన్న సిద్దయ్య, పెద్ద సిద్దయ్య, సిద్దయ్య, పీరయ్య, రామకృష్ణ, పలుగురాళ్ళపల్లి రాజేశ్వర్ రెడ్డి తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ట్రాక్టర్-ద్విచక్ర వాహనం ఢీ:యువకుడు మృతి

పోరుమామిళ్ళ రూరల్, డిసెంబరు 2ప్రభాతవార్త:

వడ్డమాను గ్రామానికి చెందిన పెద్ద పీరయ్య (22) అనే యువకుడు శుక్రవారం పోరుమామిళ్ళ నుండి బేల్దారి పని ముగించుకుని తన గ్రామానికి వెళ్తుండగా నరసింగపల్లి గ్రామం వద్ద ఎదురుగా వస్తున్న రాళ్లలోడు ట్రాక్టర్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో తల పగిలి స్పృహతప్పి పడిపోయాడు. అక్కడే ఉన్న స్థానికుల సహాయంతో అంబులెన్స్ ద్వారా పోరుమామిళ్ళ ప్రభుత్వాస్పత్రికి తరలించ చికిత్స పొందుతూ మరణించాడు.

నేడు ఈశ్వరీదేవి మఠంలో వేలం

బ్రహ్మంగారి మఠం, డిసెంబరు 02 ప్రభాతవార్త :

జగన్నాత శ్రీ ఈశ్వరీ దేవి అమ్మవారి ఆలయం నందు పాత ధ్వజ స్తంభమునకు సంబంధించిన ఇత్తడి తొడుగు మరియు పాత గంటలు, పాత ధ్వజ స్తంభం యొక్క పాత దారువును బహిరంగ వేలం ద్వారా హక్కు పొందుట కొంకు 5వ తారీఖు సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని ఈశ్వరీదేవి మఠం కార్య నిర్వహణ అధికారి బి.వి.జగన్‌మోహన్ రెడ్డి పేర్కొన్నారు.

అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

కలకడ, డిసెంబరు 2 ప్రభాతవార్త

అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి కార్యాలయాలకు వచ్చేందుకు ప్రభుత్వ నిబంధనలు మేరకు సమయపాలన పాటించాలని ఎంపీపీ శ్రీదేవి రవి కుమార్ సూచించారు. శుక్రవారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ శ్రీదేవిరవికుమార్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేపడుతున్న ప్రజా సంక్షేమ ఫలాలను పథకాలను ప్రజలకు చేరువ అయ్యే దిశగా ప్రజా సంక్షేమానికి పాటుపడుతూ మండల అభివద్ధికి పాటుపడుతూ మండలాన్ని అభివద్ధి దిశలో పయనింప చేయలని తెలియజేశారు. అనంతరం వివిధ శాఖల అధికారులు చదివి వినిపించారు. సమావేశంలో సొంత కార్యకలా పాలతో ఎంపీటీసీలు మండల సభ్య సమావేశానికి కేటాయించిన నియమానికి రాకపోగా తమ సొంత సమస్యలతో ఎంపీటీసీలు కొంతమేరకు ఆలస్యంగా రావడంతో సర్వసభ్య సమావేశం గంటపాటు ఆలస్యంగా ప్రారంభించారు. అనంతరం ఏఓ వ్యవసాయాధికారి అమత్‌కుమార్ మాట్లాడుతూ రైతులకు రబీసీజన్‌లో వేరుసెనగ విత్తనాలను సబ్సిడీ కింత పంపిణీ చేయడం జరిగింది. మండలంలో వస్తున్న పశువుల వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండేందుకు రైతులకు అవగాహన కల్పించినట్లు వైద్యాధికారి తెలిపారు.

బీసీల ద్రోహి చంద్రబాబు

పీలేరు, డిసెంబరు 2ప్రభాతవార్తః

బీసీల ద్రోహి చంద్రబాబు అని అన్నమయ్య జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు మల్లికార్జున అన్నారు. శుక్రవారం పీలేరు నియోజకవర్గం బీసీ సంఘం అధ్యక్షులు వినోద్ ఆధ్వర్యంలో మండల కార్యవర్గం ఎంపిక జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంటులో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ సాధన దిశగా బీసీలందరు ఐకమత్యంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గత ప్రభుత్వాలలో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైకాపాను గెలిపించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మర

ఓటర్ల నమోదు వేగవంతం చేయండి : తహశీల్దార్

తంబళ్లపల్లె, డిసెంబరు 2, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలో ఓటర్ల నమోదు కార్యక్రమం వేగవంతం చేయాలని అధికార యంత్రాంగాన్ని తహసీల్దార్ కళావతి ఆదేశించారు. శుక్రవారం ఆమె అధికారులతో సమీక్ష జరిపి రెండు రోజుల్లో ఫారం సిక్స్ ద్వారా ఓటర్లను గుర్తించి నమోదు కార్యక్రమం చేయాలన్నారు. బీఎల్ఓలతో పాటు వీఆర్వోలు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది మారుమూల గ్రామాల్లో 18 ఏళ్లు నండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు కావడానికి అవగాహన కల్పించి ఓటరుగా ఆధార్‌కార్డుతో లింక్ చేయాలని సూచించారు. రెండు రోజుల వ్యవధిలో ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమానికి వీఆర్ఏలు పూర్తి స్థాయిలో సహకరించాలని సూచించారు. సమీక్షలో ఆర్ఐ రవినాయక్, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వికసించిన బ్రహ్మకమలాలు

తంబళ్లపల్లె, డిసెంబరు 2, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ఓ ఇంట్లో బ్రహ్మ కమలాలు వికసించి కనుల విందు చేస్తున్నాయి. పట్టణంలోని వెంకటేశ్వర వీధిలోని జమ్మలమడుగు శ్రీనివాసులు ఇంట్లో సుమారు అరడజను బ్రహ్మ కమలాలు వికసించాయి. ఈ అరుదైన పుష్పాలు రాత్రిపూట మాత్రమే వికసిస్తాయి. వీటిని చూసేందుకు ప్రజలు ఉత్సాహం చూపుతున్నారు.

అసైన్‌మెంట్ కమిటీ జరగకుండా భూములెలా పంచారు?

లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు 2, ప్రభాతవార్త:

2007 నుంచి ఇంత వరకు అసైన్‌మెంట్ కమిటీ వేయకుండా ధనికులకు భూమి పట్టాలు ఎలా ఇచ్చారని సీపీఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి సిద్దిగల శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం లక్కిరెడ్డిపల్లె సీపీఐ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ బ్రాహ్మణ ఎర్రగుడి గ్రామ పరిధిలోని దాదాపు వంద ఎకరాల ప్రభుత్వ భూమిని ఎలాంటి అసైన్‌మెంట్ కమిటీ జరపకుండా పంపిణీ చేశారని వారన్నారు. మండల వ్యాప్తంగా దాదాపు వందల ఎకరాల ప్రభుత్వ భూమిని అనర్హులైన రాజకీయ పలుకుబడి కలిగిన వ్యక్తులకు ఎక్కడ ప్రభుత్వ భూమి కనిపించినా నిబంధనలకు విరుద్ధంగా 5 నుంచి 10ఎకరాల వరకు అసైన్ చేసి లక్షల నుంచి కోట్ల రూపాయలు విలువ చేసే భూములకు పాసు పుస్తకాలు పుట్టించారని ఆయన అన్నారు. బ్రాహ్మణ ఎర్రగుడి గ్రామ పరిధిలోని దాదాపు 200 ఎకరాల భూమిని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఆన్‌లైన్ చేశారనీ, దీనిపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి అందుకు బాధ్యులైన అధికారులను పూర్తి స్థాయిలో విధుల నుంచి తొలగించి ప్రభుత్వ భూమిని కాపాడాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలకు భూమిని పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో నిరుపేదలతో కలిసి తహసీల్దారు కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకుడు రాజారెడ్డి, రంగారెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి పాతర

టిడిపి నాయకులు ఆగ్రహం

బి.కొత్తకోట డిసెంబర్ 2, ప్రభాతవార్త

రాష్ట్రంలో జగన్ పాలన లో ప్రజాస్వామ్యానికి పాతర వేశారని, ప్రజాస్వామ్యం మట్టిలో కలిసిందని టిడిపి అసెంబ్లీ పోల్ కోఆర్డినేటర్ కుడుం శ్రీనివాసులు, మండల పార్టీ అధ్యక్షుడు నారాయణ స్వామిరెడ్డిలు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపుతో, మాజీ ఎమ్మెల్యే జి శంకర్ యాదవ్ ఆదేశాల మేరకు బి.కొత్తకోటలో ఇంద్రమ్మ కాలనీలో టిడిపి నాయకులు ఇంటింటికి వెళ్లి ఈ రాష్ట్రానికి ఇదేం కర్మ కరపత్రాలు పంపిణీ చూశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి అరాచక పాలన సాగిస్తూ ప్రజాస్వామ్యానికి బదులు రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేస్తున్నారని తీవ్ర విమర్శలు చేశారు. రాబోయే రోజులు తెలుగుదేశం పార్టీ దేనని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రోజులు దగ్గర పడ్డాయని ప్రజలు చెంప చెల్లుమనేలా తీర్పు ఇవ్వడం ఖాయమన్నారు. కార్యక్రమంలో టౌన్ కన్వీనర్ బంగారు వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి దేవరింటి కుమార్, మాజీ ఉపసర్పంచ్ పాగొండ షమీవుల్లా, మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి మస్తాన్, చాకన రాజా, రాధాకృష్ణ, ఆంధ్రప్ప నాయుడు , దేవుడు నాగరాజు, శిల్ప అంజి, బీరంగి ఆనంద్, ఆంజనేయులు, కాశిపల్లి నరసింహులు, జల్లా రామప్ప, నారాయణ, దినేష్, రంగారెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇదేం ఖర్మ కరపత్రాలు పంపిణీ

బి.కొత్తపేట డిసెంబర్ 2, ప్రభాతవార్త

18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువతీయువకులు అందరూ ఓటర్లుగా నమోదుచేసుకోవాలని తహసీల్దార్ ధనంజయులు కోరారు. స్థానిక బైపాస్ రోడ్ లోని మధురైమీనాక్షి డిగ్రీ కళాశాలలో ఓటరు నమోదుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఓటుహక్కు అనేది ప్రజా స్వామ్యంలో ముఖ్యమైనది అని అరుహులైన వారందరు ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆర్ఐలు బాలాజీ, హనీసా, కళాశాల ప్రిన్సిపాల్ రామ్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

5వ తేదీ వాహనాలకు వేలం పాట

పీలేరు, డిసెంబరు 2 ప్రభాతవార్తః

డిసెంబరు 5వతేదీన పీలేరు ఎస్ఈబీ న ందు కేసులలో పట్టుబడిన వివిధ రకాల వాహనాలను వేలం జరుగును, కావున ఆసక్తి గల వారు వివరాల కొరకు పీలేరు ఎస్ఈబీ స్టేషన్ నందు సంప్రదించగలరని తెలియజేయుచున్నామని పీలేరు ఎస్ఈబీ ఇన్స్‌పెక్టర్ గురుప్రసాద్ తెలిపారు.

మహాసభల పోస్టర్ఆవిష్కరణ

మదనపల్లె, డిసెంబర్ 2 ప్రభాతవార్త :

ఈనెల 7, 9వ తేదీల్లో ఒంగోలులో నిర్వహించే ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శులు వర్రి సురేష్‌కుమార్ కోరారు. శుక్రవారం మదనపల్లె మున్సిపల్ కార్యాలయంలో గోడపత్రికలను విడుదల చేశారు. మున్సిపల్, కార్పోరేషన్లలో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేస్తామని చెప్పి సిఎం మూడున్నరేళ్ళు కావస్తున్న ఇచ్చి మాట నిలబెట్టుకోలేదని విమర్శించారు.కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మస్తాన్, ఉపాధ్యక్షులు వరప్రసాద్, ఇంద్రాణి, పట్టణ ఏఐటియుసి కార్యదర్శి దేవా, నాగరాజు, మధు, నరసింహులు, ఓబులేసు, బాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

కులం పేరుతో దూషించిన వారిపై కేసు నమోదు

కలకడ, డిసెంబరు 2 ప్రభాతవార్తః

కులం పేరుతో దూషించిన వారిపై కేసు నమోదుచేసినట్లు ఎస్సై తిప్పేస్వామి తెలిపారు. మండలంలోని కోట గుడిబండ పంచాయతీ తెట్టు గ్రామానికి చెందిన స్థల వివాదంతో రెడ్డిశేఖర్‌నాయుడు, అతని కుటుంబ సభ్యులు శివారెడ్డి, అతని కొడుకు శ్రీనివాసులురెడ్డి ఒక వర్గం ఏర్పడి సదరు శివారెడ్డి ఇంటి పక్కనేకాపురం ఉండే ఎరుకుల కులమునుకు చెందిన కిల్లారెడ్డెమ్మ, ఆమె భర్త చలపతి పై దాడిచేసి వారిని కులం పేరుతో దూషించి అనుమానించినట్లు కిల్లారెడ్డెమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సీఎస్టీ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ముగిసిన న్యాయ విజ్ఞాన సదస్సులు

కడప లీగల్, డిసెంబరు 2, ప్రభాతవార్త:

రాజ్యాంగ వారోత్సవాలలో భాగంగా గత నెల 26 నుంచి డిసెంబరు 2 వరకు న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించినట్లు సీనియర్ సివిల్ జడ్జీ కవిత తెలిపారు. శుక్రవారం ముగింపు సందర్భంగా ఖాజీపేటలో గల ఏపీ మోడల్ స్కూలులో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఆమె రాజ్యాంగ దినోత్సవ ప్రాముఖ్యతను తెలిపారు. భారత రాజ్యాంగం అతిపెద్ద ప్రజాస్వామ్యంగా, ఒక లిఖిత రాజ్యాంగం కలిగి ఉన్న దేశంగా గర్వపడాలన్నారు. ఫండమెంటల్ రైట్స్ అండ్ డ్యూటీస్ గురించి వివరిం చారు. విద్యార్థులకు ఫండమెంటల్ రైట్స్ అండ్ డ్యూటీస్ అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. కార్యక్రమంలో ఏపీ మోడల్ స్కూల్ హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పారాలీగల్ వాలంటీరు అరుణకుమారి పాల్గొన్నారు.

రాష్ట్రానికి పట్టిన కర్మ వదిలించుకుందాం : భూపేష్‌రెడ్డి

జమ్మలమడుగు, డిసెంబరు 2, ప్రభాతవార్త:

రాష్ట్రానికి పట్టిన వైసీపీ కర్మను వదిలించుకునేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని టీడీపీ జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మైలవరం మండలం నార్జాంపల్లె గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ జగన్‌రెడ్డి పాలనలో నిరుద్యోగం రోజు రోజుకు పెరిగిపోతోంద న్నారు. రాష్ట్రానికి పట్టిన దరిద్రాన్ని వదిలించుకోవాలని పిలుపునిచ్చారు. కార్య క్రమంలో రమణారెడ్డి, కొండయ్య యాదవ్, రాయల్ కిరణ్, పాపిరెడ్డి, శ్రీని వాసులు, మల్లికార్జున, సుదర్శన్‌రెడ్డి, నవనీష్‌రెడ్డి, పుల్లారెడ్డి, రామాంజ నేయులురెడ్డి, లోకేష్‌రెడ్డి, ఖాదర్, మహేష్ యాదవ్, భాస్కర్‌రెడ్డి, నరసింహారెడ్డి, సుధీర్‌రెడ్డి, అంకాల్, ఓబులేసు, గంగాధర్‌రెడ్డి,రవి, రాజారెడ్డి, సుధాకర్, చంద్రశేఖర్‌రెడ్డి, రాజు, రంగనాయకులు, మస్తాన్, శేఖర్, కొండయ్య, దస్తగిరి, పుల్లారెడ్డి, సాంసన్, మల్లికార్జునరెడ్డి, రఫీ, ఖదీర్, దాదాపీర్, ప్రభాకర్‌రెడ్డి, రాం భూపాల్‌రెడ్డి, సునీల్‌కుమార్‌రెడ్డి, వినోద్, మస్తాన్, నరసింహులు, ఉపేంద్ర, వెంకటేష్‌నాయక్, జూబ్లా నాయక్, మునిస్వామి, చిన్న వెంకటేష్ నాయక్, ఎర్రబాబు, తెదేపా నాయకులు, కార్యకర్తలు దేవగుడి అభిమానులు పాల్గొన్నారు.

తెదేపా తీర్థం పుచ్చుకున్న 20 కుటుంబాలు

జమ్మలమడుగు, డిసెంబరు 2, ప్రభాతవార్త:

నార్జంపల్లె గ్రామంలో శుక్రవారం 20 కుటుంబాలు భూపేష్‌రెడ్డి ఆధ్వర్యంలో తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో వెంకటేష్ నాయక్, చిన్న వెంకటేష్ నాయక్, జూబ్లా నాయక్, హనుమంతునాయక్ కుటుంబాలు చేరాయి.

ఫార్మాసిస్టులు లేని మెడికల్ షాపులు, ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలి - డీవైఎఫ్ఐ

కడప వైద్య విభాగం, డిసెంబరు 2, ప్రభాతవార్త:

కడప జిల్లాలో ఫార్మాసిస్టులు లేకుండా నడుస్తున్న మెడికల్ షాపులు, ఆసుపత్రులలో మందులు విక్రయిస్తున్నా రని అటువంటి వాటిపై అధికారులు తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముడియం చిన్ని, వీరనాల శివకుమార్ తెలిపారు. కడపలో స్థానిక జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి మెడికల్ షాపులో, ఆసుపత్రుల్లో క్లినిక్‌లలో బి.ఫార్మసీ, ఎం.ఫార్మసీ చదివిన అర్హత కలిగిన ఫార్మాసిస్టులను నియమించుకోవాలని కానీ వారికి అదిక జీతాలు చెల్లించాల్సి వస్తుందని చాలా వరకు క్లినిక్‌లలో, ఆసుపత్రుల్లో, మెడికల్ షాపుల్లో అర్హత లేని వారిని పెట్టుకొని మందులు విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వాటిపై చర్యలు తీసుకోనిపక్షంలో డీవైఎఫ్ఐ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆందోళ నలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యకమంలో నగరఅధ్యక్షులు షాకీర్, నగర ఉపాధ్యక్షులు విజయ్ పాల్గొన్నారు.

బొబ్బర్ల వ్యాధితో మృతి చెందిన కోడెదూడ

– పట్టించుకోని పశువైద్యాధికారులు

కమలాపురం, డిసెంబరు 2, ప్రభాతవార్త:

కమలాపురం మండలంలో పశువులకు బొబ్బర్ల వ్యాధి విజృంభి స్తోంది. కొప్పూరి వారిపల్లెకు చెందిన శివారెడ్డి అనే రైతుకు చెందిన 9 నెలల కోడె దూడ బొబ్బర్ల వ్యాధితో మృతి చెందడంతో దిక్కు తోచని రైతు మిగిలిన పశువుల గురించి ఆందోళన చెందుతున్నాడు. పశువైద్యాధికారులు తమ పశులును కాపాడాలని కోరుతున్నాడు.

బాలునాయక్ నియామకం పట్ల హర్షం

కడప కార్పొరేషన్, డిసెంబరు 2, ప్రభాతవార్త:

ఇంజినీరింగ్ ఇన్ చీఫ్‌గా బాలూనాయక్‌ను ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఏపీ ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కేవీ రమణ, ప్రధాన కార్యదర్శి ఎం.సునీల్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం అమరావతిలో ఏపీ ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ రాజ్ చీఫ్ ఇంజినీరు బాలునాయక్‌ను ఇంజినీరింగ్ చీఫ్‌గా నియమించాలని ఏడాది కాలంగా అనేక పర్యాయాలు ప్రభుత్వం సలహా దారులు సజ్జల రామకృష్ణారెడ్డిని కోరినట్లు వివరించారు. భవిష్యత్తులో ఎస్సీ ఎస్టీ ఉద్యోగ స్తులకు ప్రమోషన్లలో ప్రాధాన్యత కల్పించాలని సీఎం వైఎస్.జగన్ మోహన్‌రెడ్డిని కోరారు. సమావేశంలో ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, రీజనల్ ప్రెసిడెంట్ వేణుగోపాల్, సీఎం రవికుమార్, జిల్లా ట్రెజరర్ బాల రాజశేఖర్, అసోసియేషన్ ప్రెసిడెంట్‌లు బాబు మోజెస్, ఈరన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ విజయకుమార్, జిల్లా గౌరవఅధ్యక్షులు గోపాల్, ఆలిండియా బంజారా సేవా సంఘం అధ్యక్షులు డా.శివ నాయక్, రామమూర్తి నాయక్ పాల్గొన్నారు.

వేర్వేరు కారణాతో ఇద్దరి ఆత్మహత్య

మదనపల్లెక్రైం, డిసెంబర్ 2 ప్రభాతవార్త :

వేర్వేరు కారణాలతో ఇద్దరు ఆత్మహత్య చేసుకొన్నారు. మదనపల్లె మండలం పొన్నూటిపాలెం గ్రామానికి చెందిన ఎం.భాస్కర్‌రెడ్డి(55) రైతు ఈయనకు భార్య శ్యామలమ్మ ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కొద్దిరోజులుగా అనారోగ్యంతో భాదపడుతున్నాడు. కుటుంబ సభ్యులు పలుచోట్ల చికిత్య చేయించినా బాగుకాలేదు. దీంతో జీవితంపై విరక్తి చెంది పురుగుల మందుతాగి ఆత్మహత్యకు యత్నించాడు. కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. శుక్రవారం పరి స్థితి విషమించి మృతి చెందాడు. అలాగే మద్యప్రదేశ్‌కు ప్రదీప్(47) పదిరోజుల కిందట ఉపాధి నిమిత్తం మదనపల్లెకు వలసవచ్చాడు. రెండు రోజులుగా కనబడక పోవడంతో ఆలయ సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఇదిలా ఉండగా శుక్రవారం బైపాస్ రోడ్డులోని ఓ చెట్టుకు వేలాడుతు కన్పించాడు. ఇటీవల ఆయన మానసికంగా బాగలేడని స్థానికులు తెలిపారు. కేసు నమోదు చేశారు.

సంక్షేమ పథకాలతో పేదలకు ఆర్థిక భరోసా : ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు డిసెంబర్ 2, ప్రభాతవార్త

రాష్ట్రంలో పేద కుటుంబాలకు ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా నేరుగా వారి బ్యాంకు ఖాతాలో నగదు జమచేసి ఆర్థిక భరోసా కల్పిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి భావితరాలకు ఆదర్శంగా నిలిచారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు శుక్రవారం సాయంత్రం స్థానిక 13 వ వార్డు శ్రీనివాస్ నగర్‌లో వార్డు కౌన్సిలర్ ఎస్ ఇర్ఫాన్ భాష నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలు తీరుపై ఆరా తీశారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి దేశంలోనే ఆదర్శ నాయకుడిగా నిలిచారన్నారు అలాంటి ముఖ్యమంత్రిని తిరిగి ఆశీర్వదించ వలసిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు కాకర్ల నాగశేషా రెడ్డి కౌన్సిలర్లు కమల్‌భాష జిలాని వైసీపీ పట్టణ అధ్యక్షులు కామిశెట్టిబాబు జిల్లా అధికార ప్రతినిధి పగిడాల దస్తగిరి ఆచారి కాలనీ గంజికుంట శివారెడ్డి స్థానిక వైసీపీ నాయకులు నన్నేసాహెబ్ పాల్గొన్నారు.

ఓటరు గుర్తింపు కార్డుకు ఆధార్ సీడింగ్

ముద్దనూరు డిసెంబర్ 2, ప్రభాతవార్త

ముద్దనూరు పట్టణంలోని ఎస్సీగిరి కాలనీలో ఓటర్ గుర్తింపు కార్డుకు ఆధార్ సీడింగ్ కార్యక్రమం జరిగింది. ముద్దనూరు ఒకటవ సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్, మహిళా పోలీసు, కాలనీలో ఆధార్ సీడింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఓటరు గుర్తింపు కార్డుకు ఆధార్ నెంబర్ లింక్ చేయాలని, కాలనీవాసులకు అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమంలో సంబంధిత వాలంటీర్ పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో ప్రజలకు ఇదేం ఖర్మ

పెద్దతిప్ప సముద్రం, డిసెంబర్ 2, ప్రభాతవార్త

రోజురోజుకు వైసిపి ప్రభుత్వంపై ప్రజలు విరక్తి చెందుతున్నారని తెలుగు దేశం పార్టీకి ప్రజల్లో ఆదరణ పెరుగుతుందని మండల టిడిపి నాయకులు ఆనంద్‌రెడ్డి తెలిపారు. పిటిఎం మండలంలోని బూచిపల్లి గ్రామంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు కలిసి శుక్రవారం రోజున ఇదేం కర్మ అనే కార్యక్రమం మండల టిడిపి కన్వీనర్ ఆనంద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఇందులో భాగంగా బూచిపల్లి గ్రామంలో ఇంటింటా తిరిగి ప్రస్తుత అధికార వైసీపీ ప్రభుత్వం అసమర్థత పాలనలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొం టున్న సమస్యలను వివరించారు. టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు కలిసి తెలుగుదేశం పార్టీ జెండాలతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు కార్యక్రమంలో టిడిపి యువనాయకులు మనోజ్ జయంత్‌రెడ్డి. సీనియర్ నాయ కులు మద్దయ్యగారిపల్లి హరి. మండల కార్యదర్శి శివానంద. మాజీ సర్పంచ్ కేశవ. మైనార్టీ నాయకులు ఫక్రుద్దీన్. పిటిఎం శ్రీన. ఆది. టిడిపి నాయకులు. కార్యకర్తలు. అభిమానులు. ప్రజలు పాల్గొన్నారు.

రాష్ట్ర మైనార్టీ వెల్ఫేర్ (విజిలెన్స్) కమిషన్‌గా బాధ్యతలు స్వీకరించిన హిదాయత్

కమలాపురం, డిసెంబరు 2, ప్రభాతవార్త:

కమలాపురానికి చెందిన హిదాయత్ ఏపీ రాష్ట్ర మైనార్టీ వెల్ఫేర్ (విజిలెన్స్) కమిషన్ మెంబర్‌గా సయ్యద్ హిదాయతుల్లా విజయవాడలో తనకు కేటాయించిన ఛాంబర్‌లో శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, ఎంపీ అవినాష్‌రెడ్డి తనపై నమ్మకం ఉంచి తనకు అప్పగించినందుకు ముందుగా కృత జ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలు శక్తివంచన లేకుండా నిర్వహిస్తామని చెప్పారు.

పశువులకు విజృంభిస్తున్న బొబ్బర్ల వ్యాధి

– పట్టించుకోని పశువైద్యాధికారులు

కమలాపురం, డిసెంబరు 2, ప్రభాతవార్త:

కమలాపురం మండలంలో పశువులకు బొబ్బర్ల వ్యాధి విజృంభిస్తోంది. మారుతున్న వాతావరణ పరిస్థితుల కారణంగా బొబ్బర్ల వ్యాధి ఆవులకు సోకుతున్నది. ఈ వ్యాధి నివారణకు ముందస్తుగా ప్రభుత్వం టీకాలు వేయాల్సి ఉన్నది. కమలాపురం మండలంలో మాత్రం టీకాలు తూతూ మంత్రంగా మమ అనిపించే విధంగా వేయడంతో వ్యాధి విజృంభిస్తోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. టీకాలు సకాలంలో వేయకపోవడం వలన పశువులకు ఈ పరిస్థితి వచ్చిందని రైతులు వాపోతున్నారు. అసలే అంటు వ్యాధి కావడంతో భయాం దోళన వ్యక్తం చేస్తున్నారు. పశువైద్యాధికారుల నుంచి కనీస వైద్య సదుపాయాలు కూడా లేవని రైతులు ఆరోపిస్తున్నారు. ప్రైవేటుగా చూపించుకుందామంటే వేలకు వేలు ఖర్చు చేయలేమని రైతులు తమ బాదను వెలిబుచ్చుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని కమలాపురం మండలంలో ఈ వ్యాధి బారిన పడిన పశువులకు సకాలంలో వైద్యసేవలు అందించి రైతులను ఆదుకోవాలని గ్రామ రైతులు, కమలాపురం రెడ్డి కాలనీకి చెందిన రైతు రెడ్డయ్య, బీడీ కాలనీకి చెందిన రవి, కొప్పూరి వారిపల్లెకు చెందిన శివకుమార్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

అధికారి వివరణ : ప్రభాతవార్త పశువైద్య అధికారిని ఈ విషయంపై వివరణ కోరగా పశువులకు వ్యాధి వచ్చిన విషయం నిజమేనని మా దృష్టికి వచ్చిందని అన్ని పశువులకు వైద్యం అందించినట్లు తెలిపారు. పై వారి వివరాలు ఆయన దృష్టికి తీసుకురాగా కుప్పూరివారిపల్లె విషయం నాకు తెలియదని, విభరాపురం గురించి కూడా విచారిస్తామని ఆయన తెలిపారు.

పేరుకే మండల సర్వసభ్య సమావేశం

కమలాపురం, డిసెంబరు 2, ప్రభాతవార్త:

ప్రజా పరిషత్ మండల అధ్యక్షులు గండి భారతి ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు జడ్‌పిటిసి సభ్యులు సుమిత్ర రాజశేఖర్, సర్పంచ్‌లు, అధికారులు కమలాపురం మండల సర్వసభ్య సమావేశం జరగగా మండల సమస్యలపై మం డల అభివృద్ధిపై ప్రజాప్రతినిధులు, అధికారులు చర్చించి నిర్ణయాలు తీసుకొని వాటిని అమలు చేయాల్సి ఉంటుంది. సాధారణంగా సమావేశాలలో మండలం లోని ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని మండల వ్యాప్తంగా అన్ని గ్రామా ల్లోని ప్రజా సమస్యలను ఆయా గ్రామాలకు చెందిన ప్రజా ప్రతినిదులతో, అధి కారులతో చర్చించి చొరవ తీసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయాలి. కానీ ఇందుకు విరుద్ధంగా ప్రజాప్రతినిధులు, అధికారులు సమయపాలన పాటించకుండా సమావేశం నిర్ణీత సమయానికి కాకుండా ఆలస్యంగా మొదలు పెట్టడమే కాక సభ్యుల హాజరు కూడా అత్యల్పంగా ఉంది. వచ్చిన అరకొర అధికారులు, పాల కులు సైతం మండల సమస్యలపై కాకుండా వారి వ్యక్తిగత విషయాలు, హాస్య భరిత సన్నివేశాలను పంచుకొని సర్వసభ్య సమావేశాన్ని మమ అనిపించారు. ప్రజాధనంతో నిర్వహించే ఇలాంటి సమావేశాల ద్వారా ప్రజాధనం దుర్వినియో గం కావడం తప్ప ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదు. కనీసం మినిట్స్ పుస్త కం కూడా రాయలేదని విమర్శలు కూడా ఉన్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధి కారు లు పర్యవేక్షించి ఇలాంటి ఘటనలు పునావృతం కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. కాగా సోషల్ మీడియాలో ప్రతిపక్షాల ద్వారా ఈ విషయం వైరల్ కావడంతో వివరణలు ఇచ్చుకుంటున్నట్లు సమాచారం.

దివ్యాంగుల పెన్షన్ రూ.10వేలు పెంచాలి

– రాష్ట్ర కన్వీనర్ దొడియం అప్జల్

ప్రొద్దుటూరు క్రైం, డిసెంబరు 2, ప్రభాతవార్త:

దివ్యాంగులకు పెన్షన్ రూ.10వేలు ప్రభుత్వం అందజేయాలని రాష్ట్ర కన్వీనర్ దొడియం అప్జల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మార్వోకు శుక్రవారం దివ్యాంగుల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు ఇటు సమాజంలోనూ, అటు కుటుంబంలోనూ అవ

రాష్ట్రస్థాయి వాలీబాల్ జట్టుకు శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల విద్యార్థి

బ్రహ్మంగారి మఠం, డిసెంబరు 02 ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న సోమిరెడ్డిపల్లె ప్రణయ్‌నాథ్ గత రెండు రోజులుగా మైదుకూరు నియోజకవర్గంలో జరుగుతున్న అన్ని జిల్లాల జూనియర్ కళాశాలల బాల, బాలికల అండర్ 19 వాలీబాల్, త్రో బాల్, కబడ్డీ, బాల్ బ్యాడ్మింటన్ మొదలగు క్రీడా పోటీలు నిర్వహించగా రాష్ట్ర స్థాయి వాలీబాల్ జట్టుకు ఎంపిక కావడం పట్ల కళాశాల కరస్పాండెంట్ ఎస్.కె.వలి, మేనేజింగ్ డైరెక్టర్ మాధవ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం నుండి రాష్ట్ర స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలకు తమ కళాశాల విద్యార్థి ప్రణయ్‌నాథ్ ఎంపిక కావడం ఎంతో గర్వ కారణమని, మా కళాశాలలో క్రీడలకు ఎంపిక కోసం క్రీడలకు సమయాన్ని కేటాయిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ముండ్లపాటి చంద్రశేఖర్, మాజీ ప్రిన్సిపాల్ మునిరెడ్డి, అడ్మినిస్ట్రేటర్ వీరనారాయణ, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గుడిపాడులో ర్యాషానికి ఇదేం కర్మ కార్యక్రమం

దువ్వూరు, డిసెంబరు 2, ప్రభాతవార్త:

మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలో శుక్రవారం తెదేపా ఆదేశాల మేరకు మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గుడిపాడులో ఇంటింటికి వెళ్లి వైకాపా వైఫల్యాలు వివరించారు. ప్రస్తుత ప్రభుత్వం వ్యవసాయ మోటార్లకు మీటర్లు ఏర్పాటు చేస్తోందని దీని వల్ల రైతులకు ఉరితాడు తప్ప ఎటువంటి లాభం లేదన్నారు. నిత్యావసర వస్తువుల పెరుగుదల, మైనింగ్ దోపిడీ తదితర వాటిని ప్రజలకు వివరించారు. ప్రజలు ఇవన్నీ గమనించి తెదేపాను ఆదరించాలని కోరారు. తెదేపా అధికారంలోకి వస్తే ప్రతి ఇంటికి లబ్ధి చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రైతు సంఘం నాయకులు కారపురెడ్డి సంజీవరెడ్డి, నాగరాజు, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మనస్తాపంతో వృద్ధుడు ఆత్మహత్య

దువ్వూరు, డిసెంబరు 2, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఏకో పల్లె గ్రామంలో జీవితంపై విరక్తితో మనస్తాపం చెంది బీరం సుబ్బారెడ్డి (69) అనే వృద్ధుడు శుక్రవారం ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలు ఇలా ఉన్నాయి. బీరం సుబ్బారెడ్డి భార్య 2 సంవత్సరాల క్రితం మృతి చెందింది. అప్పటి నుంచి భార్య లేకపోవడంతో మనస్తాపం చెందాడు. దీంతో శుక్రవారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఆయన కుమార్తె విజయ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై గురుశేఖర్‌రెడ్డి తెలిపారు. వృద్ధుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రొద్దుటూరు ఆసుపత్రికి తరలించారు.

వైసిపి పాలనతో రాష్ట్ర భ్రష్టుపట్టిపోయింది

-పోలవరం, అమరావతి పూర్తి కావాలంటే చంద్రబాబు సిఎం కావాలి
-మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి

రాయచోటి.డిసెంబర్ 02 ప్రభాతవార్త

వైసిపి పాలనతో రాష్ట్రం భ్రష్టుపట్టిపోవడమే కాకుండా రాష్ట్ర అభివృద్ధి 50 సంవత్సరాలు వెనక్కి వెళ్లిపోయిందని రాయచోటి నియోజవకర్గ టీడిపి ఇన్‌చార్జ్ రమేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. టీడిపి జాతీయ నాయకులు నారాచంద్రబాబు నాయుడు పిలుపు మేరకు శుక్రవారం రాయచోటి పట్టణంలోని 7వ వార్డు కొత్తపల్లిలో టీడిపి ఆధ్వర్యంలో ప్రజా వ్యతిరేఖ వైసిపి పాలనకు నిరసనగా రాష్ట్రానికి ఇదేమి ఖర్మ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్‌రెడ్డి వార్డులోని ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రభుత్వం గడిచిన మూడు సంవత్సరాలలోరాష్ట్రంలో కొనసాగిస్తున్న అవినీతి, అరాచక పాలన గురించి ప్రజలకు వివరించారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ ప్రజలకు రక్షణ లేకుండా పోయింది. నిత్యావసరాలు, పెట్రోల్, డీజల్ మరియు ఆర్టీసీ చార్జీలు, గ్యాస్ ధరలు వివిధ రకాల పన్నులు వసూలు చేస్తూ సామాన్యుల నడ్డి విరుస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర విభజన అనంతరం అమరావతి, పోలవరం ప్రాజెక్ట్‌ను పరుగులు తీయించిన చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి అయితే అవి పూర్తి కావడమే కాకుండా రాష్ట్ర పాలన సుభీక్షంగా ఉంటుందని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్‌బాషా, సంబేపల్లి టీడిపి అధ్యక్షులు చిన్నరెడ్డెయ్యయాదవ్, చిన్నమండెం మండలాధ్యక్షులు కొట్టేచలపతి, ఎస్‌కె హుస్సేన్, రామకృష్ణగౌడ్, సత్యారెడ్డి, పలువురు టీడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

టీబి రోగులకు న్యూట్రిషన్ ఫుడ్ పంపిణీ

రాయచోటి టౌన్.డిసెంబర్ 02 ప్రభాతవార్త

రాయచోటి పట్టణం టీబి యూనిట్‌లోని రోగులకు లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి ఆధ్వర్యంలో లయన్ కిషోర్ కుమార్ రెడ్డి కుమారుడు సాయినవనీత్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం టీబి రోగులకు న్యూట్రిషన్ ఫుడ్ పంపిణీ చేశారు. ఆర్థిక ఇబ్బందులతో నిరుపేదలయిన రోగులు న్యూట్రిషన్ ఫుడ్ అందక అనారోగ్యం నుంచి కోలుకోలేని వారి ఇబ్బందులను గుర్తించి తాము న్యూట్రిషన్ ఫుడ్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు షేక్.మహమ్మద్, వ్యవస్థాపక అధ్యక్షుడు హరినాథరెడ్డి, టీబి యూనీట్ సూపర్‌వైజర్ మల్లిఖార్జున, రత్నమాచారి, చాన్‌బాష, రామ్మోహన్‌రెడ్డి, గంగన్న, నగేష్, షణ్ముఖ రెడిమేడ్స్,సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఖోఖో క్రీడకు ఎగువ గొట్టివీడు విద్యార్థిని ఎంపిక

గాలివీడు.డిసెంబర్ 02 ప్రభాతవార్త

రాష్ట్ర స్థాయి క్రీడలకు ఖోఖో విభాగంలో తమ పాఠశాల నుంచి కీర్తన అనే విద్యార్థిని ఎంపికయినట్లు ప్రధానోపాధ్యాయులు బి.విజయ్‌భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. ఎన్‌జిఎఫ్ జిల్లా సెలక్షన్స్‌లో కోకో విభాగంలో చెన్నూరులోని బీరం శ్రీధర్‌రెడ్డి ఇంటర్నేషనల్ పాఠశాల గ్రౌండ్‌లో జరిగిన పోటీలలో ఎగువ గొట్టివీడు పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న కె.కీర్తన ఖోఖోలో మెళుకువలు ప్రదర్శించి రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు చక్రపాణి

కన్నుల పండువగా మహాలక్ష్మీ అమ్మవారికి అలంకారం

బద్వేలు రూరల్, డిసెంబరు 02 ప్రభాతవార్త :

మండల పరిధిలోని బయనపల్లె గ్రామంలో వెలసి వున్న శ్రీశ్రీశ్రీ మహాలక్ష్మీ అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు మరియు సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలను బయనపల్లె గ్రామ ప్రజల ఆధ్వర్యంలో కన్నుల పండువగా నిర్వహించడం జరిగింది. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు.

స్పందనలో వచ్చిన పిర్యాదును పరిశీలించిన తహశీల్దార్ సత్యానందం

రామాపురం.డిసెంబర్ 02 ప్రభాతవార్త

మండలంలోని బండపల్లి పంచాయతీ పుత్తుకూరు పల్లి గ్రామం సర్వే నంబర్75/2 లో 6.02 ఎకరాలకు సంబందించి న భూమి గ్రామ కంఠంలో ఉండగా కొందరు గ్రామస్థులు సది పిర్యాళ్ల రాంబాబు రెడ్డి ఆన్‌లైన్ లో నమోదు చేసుకుని ఉన్నారని ఈ విషయమై జిల్లా కలెక్టర్‌కు సోమవారం జరిగే స్పందన కార్యక్రమకంలో గ్రామస్తులు పిర్యాదు చేశారు. ఆమేరకు కలెక్టర్ నుంచి బండపల్లి గ్రామంలో భూమిని పరిశీలించాల్సిందిగా తహశీల్దార్‌కు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు తహశీల్దార్ సత్యానందం శుక్రవారం ఆ భూమిని పరిశీలించారు. ఈ సర్వే నంబర్ భూమి గ్రామ కంఠంలో ఈ భూమికి సంబందించిన నివేదికను సిద్ధం చేసి సంబందిత ఆర్డీవో, కలెక్టర్‌కు పంపడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ రవిశంకర్, విఆర్‌వో అమీర్‌బాష గ్రామస్తులు పాల్గొన్నారు.

జడ్‌పి చైర్మన్ ఆకేపాటికి మాతృ వియోగం

రాజంపేట అర్బన్, డిసెంబరు 2 ప్రభాతవార్త

జడ్‌పి చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి మాతృమూర్తి ఆకేపాటి అనసూయమ్మ(85) శుక్రవారం కన్నుమూశారు. గత కొంతకాలంగా ఆమె అనారోగ్యంతో హైదరాబాదులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గత నాలుగైదు రోజులుగా ఆమె ఇంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నారు. శుక్రవారం సాయంత్రం ఆరోగ్య పరిస్థితి విషమించి కన్నుమూశారు. ఈ సమాచారం అందు కొన్న వెంటనే సిఎం పర్యటనలో ఉన్న జడ్‌పి చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి ఆకేపాడులోని నివాసానికి చేరుకొన్నారు. అనసూయమ్మ అంత్యక్రియలు శనివారం సాయంత్రం 3 గంటలకు ఆకేపాటి ఎస్టేట్‌లో జరుగుతాయని అమర్‌నాథ్‌రెడ్డి సోదరుడు అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

వెంకటపల్లెలో సీతారామాంజనేయస్వామి ఆలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మేడా

రాజంపేట అర్బన్, డిసెంబరు 2 ప్రభాతవార్త

మండలంలోని వెంకటపల్లె అరుంధతివాడలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆర్థిక సహకారంతో 10 లక్షల వ్యయంతో నిర్మించిన సీతారామాంజనేయ స్వామి ఆలయాన్ని శుక్రవారం ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి ప్రారంభించారు. అంతకుముందు ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్నారు. వేదపండితులు శాస్త్రోక్తంగా ఆలయ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరదయ్యగారిపల్లె సర్పంచ్ ఎం.శ్రీహరి, ఎంపిటిసి పాలేటి నాగార్జున, ఉపసర్పంచ్ నరసింహులు, మాజీ సర్పంచ్ పతమూరి రెడ్డయ్యనాయుడు, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ డైరెక్టర్ జి.గుల్జార్‌బాషా, మందరం గంగిరెడ్డి, ముమ్మడి మదన్‌మోహన్‌రెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీభద్రకాళీ సమేత వీరభద్రాలయంలో ఘనంగా రాహుకాల పూజలు

రాయచోటి టౌన్.డిసెంబర్ 02 ప్రభాతవార్త

పట్టణంలోని భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయంలో శుక్రవారం రాహుకాల పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి చైర్మన్ పోలంరెడ్డి విజయమ్మ ఆలయ ఈవో డివి రమణారెడ్డిల ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు క్రిష్ణయ్య స్వాములు మరియు రాచయోగీష్ స్వామి, భద్రకాళీ అమ్మవారిని వివిద రకాల పుష్పాలు, పట్టు వస్త్రాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేకమయిన అభిషేకాలు పూజలు నిర్వహించారు. అనంతరం రాయచోటి పట్టణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్దసంఖ్యలో ఆలయానికి వచ్చి భద్రకాళీ అమ్మవారికి ప్రత్యేకాభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించి రాహుకాల పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా రాహుకాల పూజలు విశిష్టత గురించి అర్చకులు భక్తులుకు తెలియజేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు సంబేపల్లి హై స్కూల్ విద్యార్థినిలు వర్షిణి, వైష్ణవి ఎంపిక

సంబేపల్లి.డిసెంబర్ 02 ప్రభాతవార్త

జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ రాష్ట్ర స్థాయి పోటీలకు సంబేపల్లి హై స్కూల్ విద్యార్థినిలు వర్షిణి, వైష్ణవి ఎంపికయినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయిన విద్యార్థినిలను శుక్రవారం సాయంత్రం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా కేంద్రమ యినటువంటి రాయచోటి డైట్ నందు నిర్వహించిన జిల్లా స్థాయి జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ ప్రాజెక్ట్‌ల ప్రదర్శనలో తమ పాఠశాల విద్యార్థినిలు పాల్గొని మంచి ప్రతిభ కనబరిచారన్నారు. ఈ ప్రాజెక్ట్‌ల ప్రదర్శనలో జిల్లా వ్యాప్తంగా 65 మంది ప్రాజెక్ట్‌లు ప్రదర్శించగా 7 ప్రాజెక్ట్‌లు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాయన్నారు. అందులో సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన వైష్ణవి, వర్షిణి మానవుల ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని పరిరక్షించడానికి క్రాప్స్ అండ్ పొల్యూషన్ గార్డ్ అను ప్రాజెక్ట్‌లపై నివేదికలను సమర్పించారు. వీరికి గైడ్ టీచర్‌గా జీవశాస్త్ర ఉపాధ్యాయుడు మార్లఓబుల్‌రెడ్డి వ్యహరించడం జరిగింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా ప్రపంచ మానవాళిని కీటక నాశనాల నుంచి విముక్తి కలిగించవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు ఉమాదేవి, రామయ్య, నబీరసూల్, సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రకు కాంగ్రెస్, టీడీపీలు సంఘీభావం

వేంపల్లె, డిసెంబరు 2, ప్రభాతవార్త :

కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణాన్ని చేపట్టాలంటూ కన్యతీర్థం నుండి కడపకు జనవరి 9 నుండి 13వరకు భారత కమ్యూనిస్టు పార్టీ చేపట్టబోతున్న పాదయాత్ర గోడపత్రాలను శుక్రవారం వేంపల్లెలో కాంగ్రెస్, కమ్యూనిస్టు, టీడీపీ నాయకులు ఆవిష్కరించారు. ఈ పాదయాత్రకు కాంగ్రెస్, టీడీపీలు పూర్తి సంఘీభావం తెలియజేశాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ తులసిరెడ్డి మాట్లాడుతూ కడప జిల్లా చుట్టుపక్కల ప్రాంతాల పారిశ్రామిక ప్రగతికి కడప జిల్లాలో స్టీల్ ప్లాంటును నిర్మాణం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. స్టీల్ ప్లాంటుకు కావాల్సిన భూమి, నీరు, విద్యుత్, రవాణా సౌకర్యాం పుష్కలంగా ఉన్నాయని, ముడి సరుకుకు సంబంధించి కడప, ప్రకాశం, అనంతపురం, బళ్లారి జిల్లాలో ఉన్నాయన్నారు. ఉక్కు కర్మాగార నిర్మాణం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ కన్యతీర్థం నుండి కడప వరకు జనవరి 9 నుండి 13వరకు పాదయాత్ర చేయాలని నిర్ణయించడం హర్షనీయమని తెలిపారు. కాంగ్రెస్ ఈ పాదయాత్రలో పాల్గొంటుందని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికల్లోపు పూర్తి చేసి ప్రారంభించకపోతే ముఖ్యమంత్రి వేసిన పునాది రాయే వైకాపాకు జిల్లాలో సమాధి రాయి అవుతుందని తులసిరెడ్డి హెచ్చరించారు. ఈ పాదయాత్రకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని టీడీపీ మండల కన్వీనరు రామమునిరెడ్డి అన్నాఉ. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు గాలిచంద్ర, బాషా, వెంకటరాములు, మురళి, కాంగ్రెస్ నాయకులు సుబ్రహ్మణ్యం, చెన్నకేశవ, శివ, బద్రి రాఘవయ్య, రామయ్య, వెంకటేశు, టీడీపీ నాయకులు మహమ్మద్ పాల్గొన్నారు.

ఖోఖోలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

వేంపల్లె, డిసెంబరు 2, ప్రభాతవార్త :

కడపలో జరిగిన జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించిన ఖోఖో ఆటల పోటీల్లో వేంపల్లె స్వామి వివేకానంద ఉన్నత పాఠశాల విద్యార్థి ఎం.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి మంచి ప్రతిభ కనపరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు కరస్పాండెంట్ రామాంజనేయరెడ్డి తెలిపారు. ఈ విద్యార్థి క్రీడాకారులతో గట్టి పోటీని ఎదుర్కొని రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల పీఈటీ పద్మజను అభినందించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. వేంపల్లెలోని శ్రీచైతన్య విద్యార్థి యశ్వంత్‌రెడ్డి రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికయ్యారు. బీరం శ్రీధర్‌రెడ్డి ఇంటర్నేషనల్ స్కూల్‌లో గురువారం జరిగిన ఖోఖో పోటీలలో ఈ విద్యార్థి అండర్ 14 ఖోఖో విభాగంలో రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. తమ పాఠశాల విద్యార్థి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి అభినందించారు.

కుమారుడిని బతికించాలంటూ ముఖ్యమంత్రికి వినతి

- వెంటనే వైద్యం చేయించాలని ఆదేశించిన సీఎం జగన్

పులివెందుల, డిసెంబరు 2, ప్రభాతవార్త :

చిన్నవయసులోనే లివర్ దెబ్బతిన్న పిల్లాడికి ప్రభుత్వమే ఖర్చులు భరించి వైద్యం చేయిస్తుందని సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి భరోసా ఇచ్చారు. దీంతో ఆ తల్లిదండ్రుల కళ్ల వెంట ఆనందభాష్పాలు ద్రవించాయి. మూడేళ్లుగా తమ బిడ్డ పడుతున్న కష్టానికి పరిష్కారం దక్కిందని ఆ తల్లిదండ్రులు ఉబ్బితబ్బిబయ్యారు.. ఈ సంఘటన లింగాల మండల పర్యటనకు సీఎం వచ్చిన సందర్భంగా చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ధర్మవరం మండలం చిగిచర్లకు చెందిన దివాకర్‌రెడ్డి దంపతుల కుమారుడు యుగంధర్‌రెడ్డి మూడున్నరేళ్ల క్రితం లివర్ దెబ్బతింది. వైద్యుల సూచనల మేరకు బెంగళూరులోని సెయింట్‌జాన్స్ ఆసుపత్రికి వెళ్లారు. ఏడు నెలల పాటు తిరిగి అన్ని పరీక్షలు చేయించారు. లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయాలని, పెద్దమొత్తంలో ఖర్చవుతుందని వైద్యులు తెలిపారు. పేదవారైన దివాకర్‌రెడ్డి కుటుంబం అంత మొత్తం వెచ్చించలేని స్థితిలో ఉంది. దీంతో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని కలిశారు. ఆయన శుక్రవారం లింగాల మండలం పార్నపల్లెకు వచ్చిన సీఎం వద్దకు బాధిత కుటుంబాన్ని తీసుకువచ్చారు. దివాకర్‌రెడ్డి దంపతుల కుమారుడి అనారోగ్య పరిస్థితులను ముఖ్యమంత్రికి వివరించారు. ఇందుకు సీఎం వెంటనే స్పందించి మీ కుమారుడి వైద్యానికి ఎంత ఖర్చు అయినా ప్రభుత్వమే భరిస్తుందని, ఎటువంటి ఆందోళన చెందాల్సిన అసవరం లేదన్నారు. తక్షణమే బాలుడికి వైద్యసేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు విజయ్‌రామరాజును ఆదేశించారు.

తెలుగుదేశం బలోపేతానికి కృషి చేస్తాం

నందలూరు, డిసెంబరు 2 ప్రభాతవార్త



తెలుగుదేశంపార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని రాజంపేట మాజీ వ్యవసాయ మార్కెట్‌కమిటి అధ్యక్షుడు యెద్దల విజయసాగర్ పేర్కొన్నారు. విజయవాడలోని మంగళగిరి, ఉండవల్లి నందు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కుమారుడు తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను ఆయన స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా లోకేష్ బాబు పలు సూచనలు చేసినట్లు సాగర్ తెలిపారు. 2024లో లోకేష్ ఆదేశాల మేరకు చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా చూడాలని అందరి ఆకాంక్ష అని, కార్యకర్తలందరూ క్షేత్రస్థాయిలో కష్టపడి పార్టీకి పనిచేయాలని ఆదేశించ డం జరిగిందన్నారు. పేదల కోసం పనిచేసే నాయకుడు, రాష్ట్రాన్ని అభివృద్ధి నాయకుడు కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని లోకేష్ సూచించినట్లు యెద్దల విజయసాగర్ తెలిపారు.

లోకేష్‌బాబును కలిసిన సుగవాసి ప్రసాద్‌బాబు

రాయచోటి.డిసెంబర్ 02 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారాలోకేష్‌బాబును శుక్రవారం సాయంత్రం రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సుగవాసి ప్రసాద్‌బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నారాలోకేష్‌తో కలిసి రాయచోటి నియోజకవర్గం ప్రజల యొక్క సమస్యలను వైసిపి పాలనలో తెలుగుదేశం పార్టీ అనుసరించాల్సిన తీరు తదితర అంశాలను చర్చించినట్లు తెలిసింది. వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయానికి కృషిచేయాలని ప్రసాద్‌బాబుకు లోకేష్‌బాబు సూచించారు. వైసిపి ప్రభుత్వం పనితీరును ప్రజలకు వివరించాలని వారితో మమేకమయ్యి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అన్ని వేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రసాద్‌బాబుకు సూచించారు.

రాష్ట్ర టెన్నిస్‌బాల్ క్రికెట్ పోటీలకు ఎంపికైన చిట్వేలి విద్యార్థి

చిట్వేలి, డిసెంబరు 2 ప్రభాతవార్త

విద్యాశాఖ స్కూల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-19 విభాగంలో డిసెంబరు 1న రైల్వేకోడూరు బ్రిలియంట్ హైస్కూల్లో నిర్వహించిన టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీల్లో చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి రేనాటి బాబు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి, పిఇటి దేవిడ్‌ప్రసాద్‌లు తెలిపారు. ప్రభుత్వ బాలుర వసతిగృహంలో ఉండి చదువుకొంటూ క్రీడలో రాణించిన బాబుకు మెమెంటో, మెడల్స్ అందజేశారు. ఉపాధ్యాయులు దుర్గరాజు, రాజశేఖర్, యుగంధర్, చంద్రయ్య, జగన్, చినబాబు, కిరణ్‌కుమార్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు

- ఎమ్మెల్యే కొరముట్ల

ఓబులవారిపల్లె, డిసెంబరు 2, ప్రభాతవార్త:

ప్రకృతి వ్యవసాయం వల్ల రైతులకు అన్ని విధాలా మేలు జరగడంతో పాటు పంటలో మార్పు వచ్చి అధిక దిగుబడులు పొందవచ్చని రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని చెన్నరాజుపోడు గ్రామంలో ఆయన గడప గడపకు కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం పంటల పొలాల్లో పర్యటించి ప్రకృతి వ్యవసాయం మెళకువలను తెలుసుకొని పరిష్కరించారు. రైతులకు మంచి జరిగేలా పంటలు అధిక దిగుబడులు రావాలంటే ప్రకృతి వ్యవసాయం మేలని, రసాయన ఎరువులు కాకుండా సేంద్రియ ఎరువులు వాడుకొని అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్ని విధాలా రైతు సంక్షేమానికి పెద్దపీట వేయడంతో పాటు రైతులకు ఎరువులను అందుబాటులో ఉంచుతున్నారని ఆయన సూచించారు. అనేక సబ్సిడీ పథకాలు, సంక్షేమ పథకాలు రైతులకు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ టూరిజం డైరెక్టర్ సాయికిశోర్‌రెడ్డి, వక్ఫ్‌బోర్డు మెంబర్ రఫీ, వ్యవసాయ మండల వ్యవసాయాధికారి సుకుమార్‌రెడ్డి, ఇబ్రహీం, ఎంపీటీసీ వర్మ, వ్యవసాయ సిబ్బంది, యానిమేటర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ఐటీలో ముగిసిన నేషనల్ లెవెల్ వర్క్‌షాప్

ప్రొద్దుటూరు క్రైం, డిసెంబరు 2, ప్రభాతవార్త:

సాయిరాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలలో 2, 3, 4వ సంవత్సరం సివిల్ విద్యార్థులకు 25, 26, 27 తేదీల్లో టెక్నలాజికల్ ట్రెండ్స్ ఫర్ సర్వేయింగ్ అండ్ మ్యాప్ ఇండియా టీం నేషనల్ లెవెల్ వర్క్‌షాప్ నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపల్ డా.పాండు రంగన్ రవి తెలిపారు. అడ్వాన్స్‌డ్ సర్వేయింగ్ టెక్నాలజీ మెథడ్స్‌అండ్ ఎక్యుప్‌మెంట్స్ గురించి ప్రాక్టికల్స్ మరియు డిఫరెన్సింగ్ గ్లోబుల్ పొజిషన్ సిస్టం, టోల్ స్టేషన్, డ్రోన్ టెక్నాలజీని ఉపయోగించి సర్వే ఎలా చేయాలి అనే అంశాల గురించి సర్వే ఆఫ్ ఇండియా టీం విద్యార్థులకు తెలియజేశారు. సివిల్ హెచ్‌ఓడీ సురేష్‌బాబు మాట్లాడుతూ టెక్నికల్ ప్రాబ్లమ్స్ సాల్వ్ చేయడానికి తగిన టెక్నిక్స్ తెలియజేయాలని ఆశయంతో